



# విజయభాను




విశాఖపట్నం, గురువారం 19-07-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 293 పేజీలు : 8 వెల : 1 రూపాయి



# పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యం

## ముఖేష్ కుమార్ మీనా



విశఖపట్నం : దేశవ్యాప్తంగా పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. బుధవారం విశాఖ నగరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పర్యాటక శాఖ పాత్రికేయులు, విద్యార్థులు, పెట్టుబడి దారులు, టూర్ ఆపరేటర్లు కు నిర్వహిస్తున్న క్షేత్ర స్థాయి పర్యటనలలో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి నుండి విశాఖ వచ్చిన పాత్రికేయ బృందం ఇక్కడి పర్యాటక ప్రదేశాలను సందర్శించింది. ఈ నేపథ్యంలో పర్యాటక శాఖ కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా ఈ బృందంతో పాటు, విశాఖ పాత్రికేయులతో సమావేశం అయ్యారు. మీడియాతో మాట్లాడుతూ 2014 నాటికి దేశంలో 5వ స్థానంలోఉన్న ఏపీ, ప్రస్తుతం 3వ స్థానానికి చేరుకుందన్నారు. మరో మూడేళ్ళలో తాము నంబర్ వన్ ర్యాంక్ కు చేరుకుంటామని.. అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని, 2014లో ఏపీకి వచ్చిన పర్యాటకుల సంఖ్య 9 కోట్లు కాగా.. ప్రస్తుతం వీరి సంఖ్య 15.37 కోట్లకు చేరుకుందన్నారు. పర్యాటక రంగం ద్వారా. ప్రభుత్వానికి అందుతున్న ఆదాయంలో గణనీయమైన పురోగతి ఉందన్నారు. ప్రస్తుతం ఏపీలో 7 స్టార్ హోటల్స్ ఉన్నాయని.. మరో 7 స్టార్ హోటల్స్ నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. దీంతో రాష్ట్రంలో

పర్యాటకుల కోసం అందుబాటులో ఉన్న హోటల్ రూముల సంఖ్య 10 వేలు కాగా.. 2025 నాటికి గదుల సంఖ్య లక్షకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక రంగంలో అభివృద్ధి మొత్తం హైదరాబాద్ కేంద్రంగా సాగడం వల్ల రాష్ట్ర విభజన తరువాత ఏపీ పర్యాటక ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు లేకుండా పోయాయన్నారు. దీంతో మౌలిక సదుపాయాల కల్పన.. వాటి ప్రచారం కోసం వందలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోందన్నారు.

ఈ మూడేళ్ళలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడిప్పుడే ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటున్నాయన్నారు. రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు టూరిజం ఆపరేటర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. టూరిజం ప్రమోషన్ కోసం గత ఏడాది 16 ఈవెంట్లు నిర్వహించామని.. ఈ ఏడాది మరిన్ని నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని మీనా తెలిపారు. అలాగే మీడియా సహకారం

తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో పర్యాటక పరంగా.. అరకు అందాలు.. విశాఖ బీచ్.. కోనసీమ యలు.. అద్భుతమైన దేవాదాయాలు.. ఎన్నో పురాతన చారిత్రక ప్రదేశాలు ఉన్నాయని.. వాటిని అభివృద్ధి చేయడం తో పాటు.. పర్యాటకుల అభిరుచుల మేరకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అరకులో

టైడా.. హరిత రిసార్ట్ లలో స్టార్ హోటల్ వసతులు కల్పించామన్నారు. టూరిజం శాఖ హోటళ్ళకు మరింతగా పర్యాటకులను ఆకర్షించడానికి ఓయో తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ప్రస్తుతం వెయ్యి గదులకు మాత్రమే పరిమితమైన ఒప్పందాన్ని త్వరలో 25 వేల గదులకు విస్తరింప చేయాలని ఓయోకు నిర్దేశించామన్నారు. ప్రైవేటు హటళ్ళలో సైతం వసతులు పెంచి పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏవైనా పర్యాటక ప్రదేశాలకు వెళ్ళినప్పుడు కనీసం రెండు మూడు రోజులు ఉండేలా వసతులు పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. అరకులో గిరిజన సంస్కృతికి ప్రచారం కల్పించేలా ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోందన్నారు. త్వరలో నిర్మితం కానున్న అరకు కాఫీ మ్యూజియం ద్వారా కాఫీ పుట్టుక, తయారీ.. చరిత్రను ప్రచారంలోకి తీసుకు వస్తామని మీనా వివరించారు. ప్రైవేటు వ్యక్తులు నడుపుతున్న మ్యూజియం కన్నా మరిన్ని ఆధునిక సౌకర్యాలతో అద్భుతమైన ఈ మ్యూజియంను మరో 5 నెలల్లో సిద్ధం

చేయబోతున్నామన్నారు. గండికోటలో అడ్వెంచర్స్ క్లబ్.. చింతపల్లిలో స్కూబా డైవింగ్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు.అలాగే తొట్లకొండ.. యారాడల్లో బీచ్ లు.. పాపికొండలు.. బారువ.. కళింగపట్నం.. మైపాడు (నెల్లూరు).. సింగరాయకొండ (ప్రకాశం)లలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విజయవాడ, దిండి.. పాపికొండలు.. తాటిపూడిల్లో 12 హౌస్ బోట్ల ఏర్పాటుకు అనుమతి మంజూరు చేశామన్నారు. తిరుమలతో సహా రాష్ట్రంలో ప్రముఖ దేవాలయాలను సందర్శించేలా టూర్ ప్యాకేజీ లు సిద్ధం చేశామని.. ఇందుకోసం ఆర్టీసీ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. అలాగే కొన్ని టూర్ ప్యాకేజీ ల కోసం 8 వోల్వో బస్సులు కొనుగోలు చేశామన్నారు. విలేజ్ టూరిజం పేరుతో రూపొందించిన ప్యాకేజీ కింద 12 గ్రామాలు ఎంపిక చేశామన్నారు. ఈ టూర్లు ప్రతి నెలా నిర్వహిస్తామని ముకేష్ కుమార్ మీనా వివరించారు.

# నిరుద్యోగులపై ప్రభుత్వ నిర్బంధం తగదు

- నిరుద్యోగులైన అక్రమ అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలి
- ఖాళీ పోస్టులు భర్తీ చేసే వరకు ఉద్యమం ఆగదు
- డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు వి.కృష్ణారావు



విశాఖపట్నం: రాష్ట్రంలో ఖాళీ పోస్టులు భర్తీచేయాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగభృతి రెండువేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం విజయవాడలో సిఎం క్యాంప్ ఆఫీస్ వద్ద ధర్నాకు వెళ్ళిన డివైఎఫ్ఐ నాయకులను, ఎంఎల్సి బొడ్డు నాగేశ్వరరావును, నిరుద్యోగ యువతను అక్రమంగా పోలీసులతో నిర్భందానికి దిగడం అత్యంత హేయమైన చర్యని, తక్షణమే అక్రమంగా అరెస్టులు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి వి.కృష్ణారావు డిమాండ్ చేసారు.

జాబు కావాలంటే బాబు రావాలని, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి రెండు వేలు అని చెప్పి ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఈ నాలుగేళ్ళలో ఏ ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లక్షా నలభై రెండువేల ఉద్యోగాలతో పాటు రిటైర్డ్ అయినవి మరో డబ్బై వేల పోస్టులు ఖాళీలయ్యాయి. వీటన్నింటినీ భర్తీచేయాలని, గ్రూపు టు ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల భర్తీకోసం, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా గ్రూపు వన్‌లో కలిసి డిస్క్రిప్ట్ విధానంలో పరీక్ష నిర్వహించేందుకు 622, 623 జివోలను విడుదల చేసింది. ఈ జివోలను తక్షణమే రద్దుచేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి.వై.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో గత మూడునెలలుగా పెద్దఎత్తున రాష్ట్రంలో అనేక రూపాల్లో నిరసనలు తెలియజేసారు. చివరికి 18నాటికి ఖాళీల భర్తీకై నోటిఫికేషన్స్ ఇవ్వాలని లేని పక్షంలో ఛలో సిఎం క్యాంప్ ఆఫీస్‌కు తరలివస్తామని చెప్పినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది.

విజయవాడకు బయల్దేరిన అన్ని జిల్లాల డివైఎఫ్ఐ నాయకులను, నిరుద్యోగ యువతను ఇళ్ళ వద్ద, రైల్వే స్టేషన్లలో అన్యాయంగా అరెస్టులు చేసి స్టేషన్లలో బంధించారు. పోలీసుల చర్యవల్ల నెల్లూరు జిల్లాలో మాధవ్ అనేక డివైఎఫ్ఐ నాయకుడిని ఇంటి వద్ద తన తల్లిముందే పోలీసులు లాఠీచార్జి చేయడంతో ఆమె అడ్డుపడినా వదలకపోవడంతో ఆమె అకాలమరణం చెందారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం పోలీసులతో పరిపాలన చేయడం తప్ప ప్రజలకు, యువతకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని కనీసం ప్రకటన కూడా చేయలేదు. మానవత్వం లేకుండా మద్దతిచ్చిన వారిని సైతం పోలీసులు లాఠీచార్జి చేసి తీవ్రంగా గాయపరచడం దుర్మార్గం. తక్షణమే ప్రభుత్వమే ఖాళీ పోస్టులు భర్తీచేయాలి లేనిపక్షంలో రాష్ట్రవ్యాపితంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. దురుసుగా ప్రవర్తించిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# శాసన మండలి వైస్ ఛైర్మన్ ఆర్.ఎస్.కు కృతజ్ఞతలు

ఆలమూరు : జిల్లా గ్రంధాలయ సంస్థలో పనిచేస్తున్న, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు జీత భత్యాలు, ఫించన్లు 010 పద్దులో ట్రెజరీ ద్వారా చెల్లింపుపై శాసన మండలి ఉపాధ్యక్షులు, శాసన మండలి ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం తీసుకున్న నిర్ణయానికి జిల్లా గ్రంధాలయ సంస్థ పెన్షనర్ల సంక్షేమ సంఘం కృతజ్ఞతలు తెలియజేసారు.

ఆలమూరు సమత కార్యాలయంలో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎమ్. సంజయ్‌శ్రీ మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయ సంస్థలో పనిచేస్తున్న, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల జీత భత్యాలు, ఫించన్లు, ఇతర రాయితీలు వర్తింపుపై గతంలో మా జిల్లా గ్రంధాలయ సంస్థ పెన్షనర్ల సంక్షేమ సంఘం అందజేసిన విజ్ఞాపనపై 2012 ఫిబ్రవరి 29న అప్పటి ఎమ్మెల్సీ ఎమ్.వి.వి.ఎస్. శర్మ పరిష్కారం కోరుతూ శాసన మండలిలో సమర్పించారన్నారు. దీనిపై సోమవారం కాకినాడలోని కలెక్టరేట్ కోర్టు మందిరంలో శాసనమండలి ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్, శాసన మండలి ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో ఈ అంశానిపై కమిటీ సమీక్షించింది. ఈ సందర్భంగా సమీక్షకు హాజరైన పబ్లిక్ లైబ్రరీస్ సమావేశం తాలూకు సిహెచ్.వి.ఎస్. దీక్షితులు మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వం 010 పద్ధతి ద్వారా జీతాలు చెల్లించడం సాధ్యం కాదని తేల్చిందని, మరో అంశమైన గ్రంధాలయ సంస్థ ఉద్యోగులు, ఫించనుదార్లుకు ఆరోగ్య కార్డులు జారీ అంశంపై ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్టుకు ప్రతిపాదన చేయగా నమోదు చర్యలు చేపట్టినట్లు ఆయన కమిటీకి తెలిపారు. దీనిపై స్పందించిన రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ పరిష్కారానికి కృషి చేస్తారని గ్రంధాలయ ఉద్యోగులకు, పెన్షనుదారులకు హామీ యిచ్చారు.

దీనిపై సంజయ్‌శ్రీ జిల్లా గ్రంధాలయ సంస్థ పెన్షనర్ల సంక్షేమ సంఘం తరపున హర్షం తెలియజేసారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి వి.వి.ఎస్.ఆర్.సాయి, కోశాధి కారి ఎమ్. నారాయణరావు, ప్రచార కార్యదర్శి జి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన వ్యర్థాలు తొలగింపు



ఆలమూరు : మండల కేంద్రం ఆలమూరులోని సమీకృత బాలుర వసతి గృహానికి వెళ్లే మార్గంలో వున్న వ్యర్థాలు, చెత్తా చెదారాలను మంగళవారం, బుధవారం పంచాయితీ సిబ్బందితో యుద్ధ ప్రాతిపదికన తరలింపు కార్యక్రమం నిర్వహించారు. రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ సి.ఎమ్. సాయికాంత్ శర్మ సోమవారం హాస్టల్‌ను సందర్శించిన సందర్భంగా దీనిపై యిచ్చిన ఆదేశాలు మేరకు ఎంపిడిఓ ఎమ్.వి. రమణారావు, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి ఆర్.ఎన్.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది యంత్రాలు సహాయంతో చెత్తను ట్రాక్టర్లు ద్వారా సమీప డంపింగ్ యార్డుకు తరలించారు. అలాగే ఈ రహదారికి సిమెంటు రోడ్డు వేయటానికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఈఓపిఆర్‌డి బొజ్జిరాజు తెలిపారు.

## ఆలమూరు పి.ఎస్.కు ఇద్దరు కానిస్టేబుళ్లు

ఆలమూరు : ఆలమూరు పోలీస్ స్టేషనుకు ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు బదిలీపై వచ్చి బుధవారం విధులకు హాజరయ్యారు. సఖినేటిపల్లి పోలీస్ స్టేషను నుండి జె. అప్పలరాజు బదిలీపై రాగా, కపిలేశ్వరపురం మండలం, అంగర పోలీసు స్టేషను నుండి కె.పవన్‌దొర బదిలీపై వచ్చారు.

## సమస్త జీవరాశి జీవించడం కోసం

# విద్యార్థులంతా మొక్కలు నాటి, పెంచాలి

విశాఖపట్నం: సమస్త జీవరాశీ జీవించడం కోసం ప్రతి విద్యార్థీ పది మొక్కలు నాటాలి. వాటిని దత్తత తీసుకుని పెంచాలని పర్యావరణ మార్గదర్శి వైశాఖి వ్యవస్థాపకులు డాక్టర్ సూరపనేని విజయకుమార్ కోరారు. ఈ మేరకు విశాఖ నగరంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శివాజీపాలెంలోని జివి ఎమ్‌సి ప్రాథమిక పాఠశాల బుధవారం మొక్కలు నాటే కార్య క్రమాన్ని పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ నిర్వహించింది. ఇందులో భాగంగా ప్రధాన ఉపాధ్యాయని బి. దుర్గాభవాని మాట్లాడుతూ తమ విద్యార్థులందరికీ మొక్కల ఆవశ్యకత గురించి వివరించామన్నారు. వాస్తవానికి జీవవైవిధ్యం వల్ల జీవసమాజానికి పర్యావరణ సేవలు సక్ర మంగా అందుతాయని తెలిపారు. జీవవైవిధ్యం వల్ల ప్రతి సంవత్సరం మూడు ట్రిలియన్ల డాలర్లకంటే ఎక్కువ లాభం ప్రపంచానికి చేకూరుతోంది. అన్ని దేశాల స్థూల జాతీయోత్పత్తికంటే ఇది చాలా ఎక్కువ. పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ కార్యదర్శి జె.రాజేశ్వరి మాట్లాడుతూ పెరుగుతున్న భూతాపం, వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల ప్రపంచవ్యాప్తంగా కరువుకాటకాలు, తుఫానులు, వరదలు ఇలా ఎక్కడ ఎటువంటి పరిస్థితులు ఏర్పడతాయో తెలియని భయానకవాతావరణం నెలకొందన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేని వాతావరణం, జీవవైవిధ్యం, పర్యావరణ పరిస్థితులు, జీవసమతుల్యత భారత్ సొంతం. భారత్‌లో 16 శాతం భూమి ఇప్పటికే పంటలేవి పండకుండా నాశనమైపోయింది.

# గాలింపు చర్యలను ముమ్మరం చేసాం: నిమ్మకాయల చినరాజప్ప





అమలాపురం : పశువుల్లంక పడవ ప్రమాదంలో గల్లంతైన వారిలో మిగిలిన నలుగురి ఆచూకీ కొరకు గాలింపు చర్యలను ముమ్మరం చేసామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోంశాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. బుధవారం మంత్రి, జలవనరుల శాఖ ఛైర్మన్ నామన రాంబాబు, ఎస్‌పి విశాల్ గున్నితో కలిసి యానాం సావిత్రినగర్ జట్టీ నుండి బోటులో పర్యటించి యానాం, భైరవపాలెం, గోదావరి, సముద్ర ప్రాంతాల్లో గాలింపు చర్యలను పర్యవేక్షించారు. ముందుగా మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ వరద ఉధృతి ఎక్కువుగా ఉన్నందున గల్లంతైన వారి ఆచూకీ కష్టంగా ఉందని అన్నారు. తీర ప్రాంతాల్లోను, ప్రమాదం జరిగిన ప్రాంతంలోను ప్రత్యేక బృందాలను మత్స్యకారులతో వలలతో గాలింపు చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పడవలపై ప్రయాణించే రేవులు 35 గుర్తించామని, వీటిలో పెద్దవి కోటిపల్లి, నరసాపురం రేవులు కావడంతో పంట్లు ఏర్పాటుచేయడం జరిగిందని, అలాగే పశువుల్లంక, ఊడిమూడి వద్ద పంట్లు ఏర్పాటును గుర్తించామని ఇవి సిద్ధం అవుతున్నాయని మంత్రి తెలిపారు. మిగిలిన రేవుల్లో మర పడవలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. అలాగే 35 రేవుల్లోను లైఫ్ జాకెట్లు అందుబా3టులో ఉంచి ప్రతీ రేవుకు 50 చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. కోటిపల్లి, నరసాపురం రేవుల్లో వంద లైఫ్ జాకెట్లు ఉంచుతామని మంత్రి తెలిపారు. తీర గ్రామాల్లో పిల్లలు అందరికీ ఈత వచ్చునని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఈత నేర్పించేందుకు ఉత్సాహం చూపుతున్నారని, ఈ కారణంగా ప్రతీ మున్సిపాలిటీల్లో ఒక స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే పెద్దాపురం మున్సిపాలిటీల్లో ఒక స్విమ్మింగ్ పూల్ మంజూరు చేసామని, త్వరలో సిద్ధం కానున్నదని మంత్రి తెలిపారు. ఒక కోచ్‌ను పెట్టి ఈత నేర్పుతామని అన్నారు. ప్రైవేటు వ్యక్తులు స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుచేస్తే వానికి అనుమతి మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. వరద ఉధృతి ఎక్కువుగా ఉన్న దృష్ట్యా ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పడవలపై ప్రయాణించే లంక గ్రామాల పిల్లలకు పాఠశాలలకు 3 రోజులు సెలవు ప్రకటిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ విషయంపై మంత్రి జిల్లా కలెక్టర్‌తోను, జిల్లా విద్యాశాఖాధికారితోను మంత్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఛైర్మన్ నామన రాంబాబు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు), జిల్లా ఎస్‌పి విశాల్ గున్ని, జలవనరులశాఖ ఎస్ఇ, అమలాపురం ఆర్డీవో బి.వెంకటరమణ, రామచంద్రపురం ఆర్డీవో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ యానాం సావిత్రినగర్ జెట్టీ పాయింట్ నుండి స్పీడ్ బోటులో పర్యటించి గాలింపు చర్యలను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్లు పాత్రికేయులతో మాట్లాడుతూ 17 బోట్లతో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎపిఎస్‌పిఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఫైర్ బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. స్థానిక మత్స్యకారులు ఇచ్చిన సంకేతాలు ఆధారంగా కూడా గాలింపు చర్యలు చేపడుతున్నామని, గాలింపులో స్థానిక మత్స్యకారులు పెద్ద ఎత్తున సహకారం అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

జిల్లా ఎస్‌పి విశాల్ గున్ని మాట్లాడుతూ పోలీసు, రెవిన్యూ సమన్వయంతో పనిచేస్తూ గాలింపు చర్యలు ముమ్మరం చేసామని, ప్రతీరోజు ముఖ్యమంత్రి పడవ ప్రమాదంలో గల్లంతైన వారి ఆచూకీపై ఎప్పటికప్పుడు నిర్దిష్టమైన అదేశాలు ఇస్తున్నారని ఎస్‌పి తెలిపారు. బలుసుతిప్ప వద్ద 4 టీమ్‌లు పెట్టామని, గ్రిడ్‌వైజ్ గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. కలెక్టర్, ఎస్‌పిల వెంట అమలాపురం ఆర్డీవో బి.వెంకటరమణ, రామచంద్రపురం ఆర్డీవో రాజశేఖర్, అమలాపురం డిఎస్‌పి ఎవిఎల్ ప్రసన్నకుమార్, మత్స్యశాఖ జేడి జయరావు, జిల్లా ఫైర్ అధికారి జి.రత్నబాబు, ఎస్‌డిఎఫ్ డిఎస్‌పి దేవానందరావు, ఎస్‌పిఎఫ్ డిఎస్‌పి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్డీఐలో ప్రారంభమైన స్వచ్ఛతా పక్షోత్సవాలు

ఆరిలోవ: కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్షోత్సవాలను ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో బుధవారం నాడు ఘనంగా ప్రారంభించారు. స్వచ్ఛతా ప్రమాణాల పెంపునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషిని సీనియర్ మేనేజర్ మహేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా జూలై నెలాఖరు వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఇంచార్జ్ సి.వి.నరసింహదాసు వివరించారు. మొదటిరోజు కార్యక్రమంగా అందరిచే స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో 400 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్‌సిపి గెలుపుకు కృషి చేయాలి జగనన్నను సీఎం ని చేయాలి

విశాఖపట్నం : బుధవారం 34 వార్డు లో అధ్యక్షుడు పైడి రమణ ఆధ్వర్యంలో వార్డులో అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు కార్యకర్తలతో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు గారి సమక్షంలో ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సమావేశంలో వైఎస్ఆర్‌సిపి పార్లమెంట్ అధ్యక్షుడు తైనాల విజయకుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు


**శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం.. సింహాచలం.. విశాఖపట్నం జిల్లా**

**ఆర్.సి.నెం.సి3/2500/2018, తేది. 18.07.2018**

**ఫోన్: 2764949, సెల్ నెం. 9959446669**

**టెండరు - కమ్ బహిరంగ వేలం ప్రకటన**

శ్రీ స్వామివారికి చెందిన కొండదిగువ భైరవగేటు (తొలిపావంచ) వద్ద శ్రీ స్వామి వారికి భక్తులు సమర్పించిన కొబ్బరి ముక్కలను తేది. 29.07.2018 నుండి తే.31.07.2020 వరకు రెండు సం॥ల కాల పరిమితికి ప్రోగు చేసుకొనే లైసెన్సు హక్కునకు ఆసక్తి గల పాట దారులు తే.28.07.2018 దిన ఉదయం గం॥11.00ల నుండి కొండదిగువ విజయరామరాజు కళ్యాణ మండపము నందు టెండర్ - కమ్ - బహిరంగ వేలము నిర్వహించబడును. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు కరపత్రము నందు పేర్కొన్న ప్రధమ ధరావత్తు సొమ్మును నగదుగా కాని లేక కార్యనిర్వహణాధికారి, సింహాచలం దేవస్థానం వరి పేరున డి.డి. రూపములో కాని చెల్లించి రేషన్‌కార్డు/ఇంటిపన్ను రశీదు జెరాక్సు కాపి లేదా ఇతర అడ్రస్ ప్రూఫ్ నిమిత్తము సమర్పించవలెను. తదుపరి పాన్‌కార్డు మరియు ఆధార్‌కార్డు జెరాక్సు కాపీలు తప్పనిసరిగా సమర్పించవలెను. టెండరు బాక్సు నందు తేది. 28.07.2018 ఉదయం గం॥9.00ని॥ల నుండి 11.00 గం..లోపున సీల్డు టెండర్లు వేయవలెను. అనంతరము బహిరంగ వేలము జరుపబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

సం/- కె. రామచంద్రమోహన్
కార్యనిర్వహణాధికారి



**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎఎంసి/17-18/297**

1. ఎన్‌డి(వి) వద్ద ఎమ్‌వైఎస్ విభాగముకై 252 బ్యాటరీ ద్వారా నడిచే ట్రాలీల మరమ్మతు/నిర్వహణకై ఇ-ప్రొక్యూర్ మెంటు ద్వారా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 45,300/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **11 ఆగస్టు 18 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**డిజిఎమ్ (ఆర్‌పి)**

**davp 10702/11/0059/1819**





# విజయభాను







విశాఖపట్నం, గురువారం 19-07-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 293 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# సభ సజావుగా సాగనివ్వండి

- 15 ఏళ్ల తర్వాత అవిశ్వాస తీర్మానం
- అప్పుడు వాజ్‌పేయిపై.. ఇప్పుడు మోదీపై..
- అవిశ్వాసంపై శుక్రవారమే చర్చ
- ఖరారు చేసిన స్పీకర్ సుమిత్రా మహాజన్



దిల్లీ: దాదాపు పదిహేనేళ్ల తర్వాత లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం మళ్లీ తెరపైకి వచ్చింది. ఏపీ పునర్విభజన చట్టంలోని హామీలను నెరవేర్చడంలో తాత్సారాన్ని నిరసిస్తూ కేంద్రంపై తెదేపా, కాంగ్రెస్ బుధవారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. అవిశ్వాస తీర్మానంపై శుక్రవారం చర్చ జరుగుతుందని స్పీకర్ చెప్పడంతో దీనిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే, గతంలో చివరి సారిగా 2003లో పార్లమెంటులో అవిశ్వాస పరీక్షను నాటి ప్రధాని వాజ్‌పేయి ఎదుర్కొన్నారు. కాగా నేడు కేంద్ర ప్రభుత్వమైన మోదీపై విమర్శనాస్త్రాలు గుప్పించారు.

2003లో చివరిసారిగా అవిశ్వాస తీర్మానాన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అప్పటి వాజ్‌పేయి ప్రభుత్వంపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టారు. ఇప్పటి వరకూ ఇదే చివరి అవిశ్వాస తీర్మానం. ఇది 314-189 ఓట్ల తేడాతో వీగిపోయింది. అణుఒప్పందం విషయంలో 2008లో యూపీఏ ప్రభుత్వానికి బయట నుంచి మద్దతు ఇచ్చిన సీపీఎం దాన్ని ఉపసంహరించుకోవడంతో నాటి మన్మోహన్ సర్కార్ విశ్వాస పరీక్ష ఎదుర్కోవాల్సి వచ్చింది. అదలా ఉంచితే, మళ్లీ వాజ్‌పేయి తర్వాత (15 సంవత్సరాల తర్వాత) 2018లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం చేయాలని, ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ మోదీ సర్కార్‌పై అవిశ్వాస తీర్మానం ఇచ్చింది. దీన్ని ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఎన్డీయే ప్రభుత్వం వెల్లడించింది.

**అవిశ్వాసంపై శుక్రవారమే చర్చ**
**ఖరారు చేసిన స్పీకర్**
**సుమిత్రా మహాజన్ ఆమోదం**

ఏపీకి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వంపై తెదేపా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ఆమోదించారు. దీనిపై శుక్రవారం చర్చ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆ రోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేసి అవిశ్వాసంపై చర్చ చేపడతామని తెలిపారు. బీఏసీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సోమవారం రాజ్యసభలో ఏపీ విభజన చట్టంపై స్వల్పకాలిక చర్చ చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

అంతకుముందు లోక్‌సభలో అవిశ్వాస తీర్మానాన్ని తెదేపా ఎంపీ కేశినేని నాని ప్రవేశపెట్టారు. తెదేపా ఎంపీల అవిశ్వాస తీర్మానం అందిందని స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించి.. దాన్ని సభ ముందు ఉంచారు. తీర్మానంపై చర్చకు విపక్ష సభ్యులు మద్దతుగా నిలిచారు. 50 మందికిపైగా సభ్యులు మద్దతుగా లేచినిలబడటంతో స్పీకర్ అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించారు. చర్చపై తేదీని బీఏసీ సమావేశంలో ఖరారు చేశారు.

మరోవైపు, తెదేపా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, టీఎంసీ, ఎన్సీపీ, ఎంఐఎం, ఆర్జేడీ, ఆరెస్పీ, సమాజ్‌వాదీ పార్టీ, ఆప్ తమ మద్దతు ప్రకటించగా.. తెరాస, బీజేడీ పార్టీలు తమ మద్దతును ప్రకటించలేదు.


**సభలోనే అమీతుమీ..**

ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వంపై టీడీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ఆమోదించారు. దీనిపై శుక్రవారం

తరువాయి 4లో..

## ఏపీకి ఇచ్చింది, చేసిందీ సభలోనే వివరిస్తా

### బిజె ఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు



అమరావతి: అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు తీసుకోవడం మంచి నిర్ణయం అని ఏపీ బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు అన్నారు. ఈ చర్చలో ఏపీకి తాము చేసిందేంటో, ఎంత ఇచ్చిందీ సభలోనే ప్రజలకు వివరిస్తామని అన్నారు. బుధవారం ఇక్కడ మీడియాతో మాట్లాడిన ఆయన.. అవిశ్వాసంపై చర్చ సందర్భంగా ఏపీకి సంబంధించిన కొన్ని ప్రాజెక్టులను ప్రకటించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

విశాఖ రైల్వే జోన్ కూడా ప్రకటిస్తారని అనుకుంటున్నానని చెప్పారు. బీజేపీ-టీడీపీ వ్యవహారంలో

తరువాయి 4లో..

## వైకాపా నేత అనవసర విమర్శలు చేస్తున్నారు

### ఎంపీ కింజరాపు రామ్మోహన్



అమరావతి: కేంద్రాన్ని నిలదీసే ధైర్యం లేక వైకాపా నేత విజయసాయిరెడ్డి అనవసర విమర్శలు చేస్తున్నారని తెదేపా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. విభజన హామీల అమలు కోసం పార్లమెంటు సమావేశాల్లో అవిశ్వాస తీర్మానం పెట్టి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే ప్రజలను పక్కదారి పట్టించేందుకు వైకాపా ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాలు సాధించేందుకు తెదేపా ఎంపీలు దేశవ్యాప్తంగా మద్దతు కూడగడుతుంటే దీనిని సహించలేక

తరువాయి 4లో..

## అవినీతిలో మాత్రం స్మార్ట్ సిటీ



స్మార్ట్ సిటీగా మాత్రం మారలేదు..

ఈజ్ ఆఫ్ డూయింగ్ కాదు..
ఈజ్ ఆఫ్ కరప్షన్..

మోసం చేయడంలో
చంద్రబాబుకు నెంబర్‌వన్ స్థానం..

లంచాలు లేనిదే
పనులు జరగడం లేదు..

కాకినాడ బహిరంగ సభలో
వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి..

కాకినాడ : ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఈజ్ ఆఫ్ డూయింగ్ కాదు ఈజ్ ఆఫ్ కరప్షన్ అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

తరువాయి 4లో..

## ఎలాంటి పరిణామాలకూ వెనుకాడొద్దు



- మన పోరాటం భావి తరాల వారి కోసమే
- సభ నుంచి సస్పెండ్ చేసినా వెనుకంజ వేయొద్దు
- ప్రజాకోర్టులో వారిని దోషులుగా నిలబెట్టాలి
- ఎంపీలతో చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్

అమరావతి: పార్లమెంట్‌లో తెలుగుదేశం పార్టీ పోరాటం భావి తరాల కోసమేనన్న విషయం అందరికీ స్పష్టం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. సభ నుంచి సస్పెండ్ చేసినా వెనుకంజ వేయొద్దని.. ఎలాంటి పరిణామాలకైనా సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. రాష్ట్రం కోసం పోరాటం కొనసాగించాలని తేల్చిచెప్పారు. తాను దిల్లీ పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తుంటానని..., ఒక లక్ష్యం కోసం చేస్తున్న పోరాటానికి అందరి మద్దతు

తరువాయి 4లో..






## అవిశ్వాస తీర్మానానికి అన్ని ప్రతిపక్షాలు మద్దతిచ్చాయి

- ఏపీకి న్యాయం చేయాలి .. బాధితుల డిమాండ్
- మొదటి రోజే గందరగోళం, నిరసనల మధ్యనే కార్యక్రమాలు
- బుధవారం మధ్యాహ్నం వరకు స్వల్ప వాయిదా
- పార్లమెంట్ బయట, లోపల తెదేపా ఎంపీల ఆందోళన

దిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. లోక్‌సభ ప్రారంభంకాగానే వివిధ పక్షాలకు చెందిన సభ్యులు సభలో నిరసనకు దిగారు. వాయిదా తీర్మానాల కోసం సభ్యులు పట్టుబట్టారు. అయితే స్పీకర్ సుమిత్రామహాజన్ ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు.

ఏపీకి జరిగిన అన్యాయంపై తెదేపా ఎంపీలు పార్లమెంట్ బయట, లోపల ఆందోళన కొనసాగించారు. సమావేశాలకు ముందు పార్లమెంట్ ఆవరణలో ప్లకార్డులు చేతబట్టి నేతలు ఆందోళనకు దిగారు. లోక్‌సభ ప్రారంభంకాగానే అవిశ్వాస తీర్మానంపై చర్చకు తెదేపా సభ్యులు పట్టుబట్టారు. ఏపీకి ప్రత్యేక హోదా కోరుతూ సభలో నినాదాలు చేశారు. ఏపీకి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. విభజన హామీలను నెరవేర్చాలని కోరారు. విపక్ష సభ్యుల ఆందోళనల నేపథ్యంలో ప్రశ్నోత్తరాల తర్వాత ఆయా అంశాలపై



చర్చిద్దామని స్పీకర్ వారికి సర్దిచెప్పారు. అయితే సభ్యులు నిరసనలను ఆపకపోవడంతో సభ్యుల నినాదాల మధ్యే ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగుతోంది.

అటు రాజ్యసభ ప్రారంభమైన తర్వాత కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. అనంతరం ఏపీకి జరిగిన అన్యాయంపై తెదేపా సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. ఏపీకి ప్రత్యేక హోదా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీంతో సభను ఛైర్మన్ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.




రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# చిరు వ్యాపారులకు లయన్స్ క్లబ్ గొడుగులు పంపిణీ



భీమునిపట్నం: భీమిలి మండలం లోని రాజుల తాళ్ళవలస గ్రామంలో ని ఎలిమెంటరీ స్కూల్ ను లయన్ ఎ.వి వర్మ దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ లో ఉన్న పిల్లలకు స్కూల్ డ్రెస్ లు,అవసరమైన పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ స్కూల్ కు అవసరమైన వసతులు కల్పిస్తానని అన్నారు . అనంతరం హైవే పై ఎండలో వ్యాపారాలు చేస్తున్న వారికి లయన్స్ క్లబ్ గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఆర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వర్మ ,రూరల్ టీడీపీ అధ్యక్షులు డి.ఎ.ఎన్ రాజు, వుయ్ కేర్ యు సంస్థ కోర్డినేటర్ వెంపాడ. శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో మరింత ముందడుగు

భీమునిపట్నం: దాతల సహకారం ఉంటే అనాధలకు సహాయం చేయడంలో ముందడుగు వేయగలమని వుయ్ కేర్ యు సంస్థ కోఆర్డినేటర్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తగరపువలస రాధికా టెక్స్ టైల్స్ కు చెందిన కొప్పల కోటేశ్వరరావు కుమార్తె శ్రీశ్వేత పుట్టినరోజు సందర్భంగా నిడిగట్టు లో ఉన్న వృద్ధాశ్రమం ,దీపాల్ భవన్ నకు రూ.10వేల రూపాయలు విలువచేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారం ఉంటే మరింత సహాయం చేయడంలో ముందడుగు వేయగలమని అన్నారు. ఈసందర్భంగా కొప్పలకోటేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వుయ్ కేర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్‌కు టి.వి వితరణ

భీమునిపట్నం: తగరపువలస లో మార్కెట్ వద్ద ఉన్న శ్రీ సరస్వతి ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూల్ కు పూర్వవిద్యార్థి టి వి ని అందజేసారు . రాజవీధిలో ఉన్న డిసిఆర్ ఎలక్ట్రికల్ దుకాణం యజమాని దుర్గా శేఖర్ ఆయన ఆర్ధికసాయంతో డిజిటల్ 49 హెచ్. డి.ఎల్.ఇ.డి టీవీ ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు మంచి విద్యను అందించేందుకు ఈ టీవీ ఉపయోగపడుతుందని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో వుయ్ కేర్ యు సభ్యులు, వ్యాపారి దుర్గా కోటి,మాజీ కౌన్సిలర్ కోసూరి రాంబాబు,వాసవి క్లబ్ సభ్యులు లక్ష్మణ్, మాష్టర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయంలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు

నర్సీపట్నం: 2018-2019 విద్యా సంవత్సరానికి 6, 7 తరగతుల్లో మిగిలిన ఖాళీలను భర్తీ చేయుటకు దరఖాస్తు కోరుతున్నట్లు నర్సీపట్నం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు తెలిపారు. ప్రవేశ పరీక్ష ఆగస్టు 10న ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయం(భీమిలి)లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదాయ పరిమితి రూ.లక్ష ఉండాలన్నారు. విశాఖజిల్లాలో బాలికలకు భీమిలి, అచ్యుతాపురం బాలురకు నర్సీపట్నం నందు విద్యాలయాలు ఉన్నాయన్నారు. ఎంపిక పరీక్షలో కనబరచిన ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్ ఆధారంగా ఖాళీలు పూరించడం జరుగుతుందన్నారు. 21.07.2018 నుండి 31.07.2018 వరకు http:aprjctc.apcfss.in సైట్ నుండి దరఖాస్తు చేయాలన్నారు.

### పురోణీల క్రమబద్ధీకరణకు దరఖాస్తుల ఆహ్వానం

రోలుగుంట: గ్రామ పురోణిల క్రమబద్ధీకరణకు వచ్చే నెల 4వతేదీ వరకు గడువు విధించినట్లు తహశీల్దార్ అప్పలనాయుడు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. క్రమబద్ధీకరణ చేసుకోవాలనుకునే రైతులు మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొత్తం ప్రక్రియ 21 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. మండలంలో చిన్న, సన్న కారు రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


# రాయితీపై సాగు పనిముట్లు

రోలుగుంట: రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు సరఫరా చేయనున్నట్లు వ్యవసాయాధికారి పి.విజేత తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పవర్ ట్రిల్లర్, పైపులు, నీటి ఇంజన్లు, స్ప్రేయర్లు తదితర పనిముట్లు రాయితీపై ఇస్తామని, కావాల్సిన రైతులు పాస్ బుక్, ఆధార్ కార్డు జెరాక్స్ కాఫీల జత చేసి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# త్వరలో సిసి రోడ్ల పనులు ప్రారంభం

కొయ్యూరు: మండలంలో త్వరలో సిసి రోడ్ల పనులు ప్రారంభించనున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ బసవేశ్వరరావు తెలిపారు. చీడిపాలెంతో పాటు మరికొన్ని చోట్ల సిసి రోడ్లు నిర్మించాల్సి ఉందన్నారు. సిమెంట్ రాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారన్నారు. అయితే ఆరులోడుల సిమెంట్ కొయ్యూరు చేరడంతో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# చంద్రన్నబీమా పరిహారం పంపిణీ



భీమునిపట్నం: భీమిలి జోన్ 15వవార్డు రెల్లివీధిలో ఇటీవలే మృతి చెందిన నిమ్మకాయల మురళి భార్య లక్ష్మికు రూ 2 లక్షల చంద్రన్నభీమా బాండ్ ను భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్నభీమా ప్రతీ ఒక్కరూ కట్టాలని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెంటపల్లి యోగీశ్వర్రావు, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, కనకల అప్పలనాయుడు, దాసరి వెంకటేష్, గిడుతూరి. శ్రీనివాసరావు,కొక్కిరి అప్పన్న, ఎస్.జోగారావు, జి.పోలిరాజు, వి.పోతురాజు, ,15వవార్డు జన్మభూమి కమిటీ సభ్యులు గూడపురాజు, భీమామిత్ర పోతిన.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయమే మేలు



నర్సీపట్నం: ప్రకృతి వ్యవసాయమే మేలు అని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. బుధవారం ధర్మసాగరం గ్రామంలో ప్రకృతి ఎరువైన ఘన జీవామృతంను తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన పెట్టుబడి తగ్గి పంట దిగుబడి అధికంగా వస్తుందన్నారు. కావున రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సుకల అప్పలనాయుడు, సీఆర్పీ,ఐసీఆర్పీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

# బూత్ కన్వీనర్లే పార్టీకి బలం

## వైసిపి అనకాపల్లి పార్లమెంట్ కోఆర్డినేటర్ వరుడు కళ్యాణి



నాతవరం: బూత్ కన్వీనర్లే పార్టీకి బలమని వైసిపి అనకాపల్లి పార్లమెంట్ కోఆర్డినేటర్ వరుడు కళ్యాణి అన్నారు. బుధవారం నాతవరంలో వైయస్సార్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపునకు బూత్ కన్వీనర్లు ఇప్పటి నుంచే కష్టించి పని చేయాలన్నారు. వైసిపి నర్సీపట్నం నియోజకవర్గ కన్వీనర్ పెట్ల ఉమాశంకరగణేష్ మాట్లాడుతూ జగన్ పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యమన్నారు. ఆయనను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. అనంతరం బూత్ కన్వీనర్లను ఎన్నుకొని వాటితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు కొమిరలో గ్రామదర్శిని

గొలుగొండ: ఈ నెల 19వ తేదీన కొమిరలో గ్రామదర్శిని గ్రామ వికాశం కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కొమిర గ్రామంలో నిర్వహించే కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదే విధంగా 25న పాకలపాడు, రావణాపల్లి, 26న నాగాపురం, కొంగిసింగి గ్రామదర్శిని కార్యక్రమం జరుగుతుందన్నారు.

# పరిశోధన లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

## ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు

విశాఖపట్నం: ఆచార్యులు పరిశోధన లక్ష్యాలను ఏర్పరచుకుని పనిచేయాలని తదనుగుణంగా అకడమిక్స్‌లో ప్రగతి సాధించాలని ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు అన్నారు. నూతన సిద్దాంతాలను ప్రతిపాదించాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం ఉదయం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న స్వల్పకాలిక శిక్షణ తరగుతులలో ఆయన 'టీచింగ్ అండ్ రీసెర్చ్ ' అంశంపై ప్రసంగించారు. ప్రతీ అధ్యాపకుడు పరిశోధనపై ప్రత్యేక శ్రద్ద చూపాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యమైన పరిశోధనలు ఎంతో విలువను కలిగిస్తాయన్నారు. పరిశోధనల్లో వివిధ దశలను ఆయన వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం, ఆచార్య ఎన్.ఏ.డి పాల్, డాక్టర్ చల్లా రామకృష్ణ, డాక్టర్ వి.శ్రీమన్నారాయణ మూర్తి, డాక్టర్ హరనాథ్, డాక్టర్ శైలజ తదితరులు ప్రసంగించారు.

# యువతకు నైపుణ్య శిక్షణ కోర్సులు

**- 31వ తేదీలోగా దరఖాస్తు చేయాలి - రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్**

విశాఖపట్నం: నైపుణ్య శిక్షణ కోర్సులను నిరుద్యోగ యువతకు నిర్వహించనున్నట్లు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ అన్నారు.ఏపిస్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో ఫైర్ సేఫ్టీ, ఫారిజన్ లాగ్వేజ్, ఫిట్‌నెస్ ట్రైనర్ కోర్సుల్లో మూడు నెలల కాలవ్యవధితో కోర్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక్కో కోర్సులో 60 మందికి ప్రవేశం కల్పించడం జరుగు తుందన్నారు. ఆగస్టు మాసం నుంచి కోర్సులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత, విశ్రాంత సైనికోద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఆసక్తి కలిగిన వారు తమ దరఖాస్తులను జిల్లా సైనిక సంక్షేమ అధికారి ద్వారా ఏయూ అకడమిక్ డీన్ కార్యాలయంలో ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తులు అందించాలి. ఇంటర్ విద్యార్హత కలిగిన వారు ఈ కోర్సులకు దరఖాస్తు చేయవచ్చును.

# జర్నలిజం బిఓఎస్ ఛైర్మన్‌గా డి.వి.ఆర్ మూర్తి

## ఉత్తర్వులు అందజేసిన వీసీ నాగేశ్వర రావు

విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం జర్నలిజం విభాగ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా ఆచార్య డి.వి.ఆర్ మూర్తి నియమితులయ్యారు. బుధవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తన కార్యాలయంలో ఆచార్య డి.వి.ఆర్ మూర్తికి ఉత్తర్వులు అందజేసి అభినందించారు. ప్రస్తుతం ఆచార్య మూర్తి ఏయూ విదేశీ భాష అధ్యయన విభాగాధిపతిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వీసీ నాగేశ్వర రావు మాట్లాడుతూ జర్మన్, ఫ్రెంచ్, జపనీస్, స్పేనిష్, సాఫ్ట్‌స్కిల్స్ కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్యను 40 నుంచి 50కి పెంచాలని సూచించారు. విదేశీ భాష అధ్యయన విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజం విభాగ ఆచార్యులు, మీడియా రిలేషన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 10గ్రాముల గుడ్లు ఏ సెంటర్‌కీ సరఫరా చేయలేదు

## సిడిపిఒ గౌతమ్

కొయ్యూరు: మండలంలోని గదబపాలెం అంగన్వాడీ సెంటర్‌కి 10 గ్రాముల గుడ్లు సరఫరా చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని సిడిపిఒ గౌతమి తెలిపారు. ఈ మేరకు ఆమె గదబపాలెం సెంటర్‌ను జూన్ 1వ తేదీన పర్యటించి సరపరా చేస్తున్న గుడ్లు, పాలను ఆమె పరిశీలించారు. ఏ సెంటర్‌లో కూడా 10 గ్రాములు గుడ్లు సరఫరా లేవని అక్కడి గ్రామస్థులు గొంప నారాయణమ్మ, జి.దేవుడమ్మ, దుంపా కొండమ్మ, అంగన్వాడీ టీచర్‌లకు తెలిపారన్నారు. సుమారు 50 గ్రాములకు తక్కువ గుడ్లు ఉంటే తీసుకోవద్దని తెలియజేశామన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ వర్ధంతి

కొయ్యూరు: దివంగత మాజీ ఎమ్మెల్యే ఎంవివి.సత్యనారాయణ 11వ వర్ధంతి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. చింతపల్లి ఎమ్మెల్యేగా రెండు దఫాలు పని చేసి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పతకాలు అందించిన ఘనత ఆయనకే దక్కిందని పలువురు కొనియాడారు.

మండలంలో టిడిపి నాయకులు అల్లూరి కళామందిరం వద్ద వర్ధంతి సందర్భంగా సత్యనారాయణ ఫొటోకు పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.సత్యనారాయణ, జెడ్పీటీసీ గాడి శ్రీరామ్మూర్తి, టీడీపీ మండల అధ్యక్షులు కొర్రు రామ్మూర్తి, టీడీపీ నేత షేక్ బషీర్, తోట దొరబాబు, అనిశెట్టి చిరంజీవి, వాసా రాము, పలువురు సర్పంచ్‌లు, ఎంవివి కుమారులు అశోక్, చిన్నా పాల్గొన్నారు. అనంతరం వర్ధంతిని పురస్కరించుకొని వృద్దులకు చీరలు, ఆసుపత్రిలోని రోగులకు పాలు పంపిణీ చేశారు.

# గురుకులాలకు నలుగురు విద్యార్థుల ఎంపిక

రావికమతం: మండలంలోని టి.అర్జాపురం క్లస్టర్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు చెందిన నలుగురు విద్యార్థులు ఏపి గురుకుల విద్యాలయాలకు ఎంపికయ్యారు. పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 30 మంది పేద విద్యార్థులకు సీఆర్పీ రామారావు గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ ఇచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ 8న ఈ పరీక్ష జరిగింది. శిక్షణ పొందిన 30 మంది విద్యార్థుల్లో తొలి విడత 18 మంది, రెండో విడతలో నలుగురు అర్హత సాధించారు. తాజాగా తుది విడతగా ప్రకటించిన జాబితాలో వై.హారిక(కోనాం), ఎన్.పావని(భీమునిపట్నం), కె.దీక్షిత(భీమునిపట్నం),కె.సంతోషి(మారికివలస-విశాఖ)లోని గురుకులాలకు ఎంపికయ్యారు. ఉచిత శిక్షణ ఇచ్చిన సీఆర్పీని ఎంఇఒ అప్పారావు తదితరులు అభినందించారు.

### పాకలపాడులో 120 కేజీల గంజాయి పట్టివేత

గొలుగొండ: పాకలపాడులో 120 కేజీల గంజాయి,కారు, బైక్‌తో నలుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం మండలంలో పాకలపాడు వద్ద బుధవారం తెల్లవారుజామున ముందస్తు సమాచారం మేరకు పోలీసులువాహనాల తనిఖీ చేస్తుండగా ఏజెన్సీ నుంచి కారులో గంజాయి రవాణా సాగిస్తున్నట్లు గుర్తించామన్నారు. కారులో ఉన్న 120 కేజీల గంజాయి, బైక్ కారును సీజ్ చేసినట్లు తెలిపారు. గొలుగొండ మండలం రావణాపల్లి గ్రామానికి చెందిన గొర్లె గంగునాయుడు, హైదరాబాద్‌కు చెందిన రమేష్, మహారాష్ట్రకు చెందిన కె.జంగు, నరేష్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఒక వ్యక్తి పరారైనట్లు తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.2.40లక్షలు ఉంటుందని చెప్పారు.

**CHANGE OF NAME**

I, Smt. **SARIKA PARVATHI,** W/o. Gowreeshu, aged 33 years, residing at Pedathadivada village, Denkada Mandal, Vizianagaram District, declares that my name was wrongly posted in my husband's army records instead of Smt. **SARIKA PARVATHI** as **PARVATHI**, by mistake my surname was not posted. Hence, hereafter I will be called as Smt. **SARIKA PARVATHI**, who ever it may concern.

**-SARIKA PARVATHI**

# 22న అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా మహాసభలు

## అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కోరాడ అనురాధ



నర్సీపట్నం: అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా మహాసభలు ఈ నెల 22న నర్సీపట్నం ఎన్జీఒ హోమ్‌లో నిర్వహిస్తున్నట్లు అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) సంఘం జిల్లా కార్యదర్శి కోరాడ అనురాధ తెలిపారు. బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.మంజుల, కార్యదర్శి లలిత మహాసభలకు హాజరవుతారన్నారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం, ఏఐటియుసితో మాత్రమే సాధ్యమౌతుందన్నారు. కార్యకర్తలు, హెల్పర్లు సభ్యత్వం కలిగిన వారందరూ తప్పక హాజరు కావాలని కోరారు. సభలను విజయవంతం చేసేందుకు మండలంలో పర్యటించడం జరిగిందన్నారు. ప్రతీ నెలా వేతనాలు, మినీ వర్కర్లకు సమాన వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలని ప్రధాన డిమాండ్లతో ఇటీవల రాష్ట్ర అంగన్వాడీ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.మంజుల ముఖ్యమంత్రికి విన్నవించారని తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అప్పలరాజు, జిల్లానాయకులు కె.కృష్ణవేణి, స్థానిక నాయకులు మడ్డు సత్యవతి, ఎంవిఎస్ఎస్ జగదాంబ, కార్యకర్తలు మడ్డు దివ్య, నూకరత్నం, లాలం వెంకటలక్ష్మి, హెల్పర్లు తమనార లక్ష్మి పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT JUDGE PONDICHERRY**

**A.S.No: 20 of 2015**

**Chinthalapudi Krishna Jyothi ...Appellant**

**Vs**

**(1) Mellam Nukambaram**
**(2) Mellam Srinivasarao alias Chinna**
**(3) Rudrakshmi Surya Prabhakara Gowri Lakshmi ...Respondents**

**PUBLICATION FOR NOTICE OF HEARING**

**To : R-3**
**Rudrakshula Surya Prabhakara Gowri Lakshmi Kumari,**
**W/o. Sri Hari Siva Koti Satyanarayana,**
**Gandhi Nagar,**
**Mettacuru,**
**Yanam.**

Referred Appeal is preferred against Judgement & Decree in OS.No: 11 of 2008 in Sub Court at Yanam.

Take notice that Notice in said Appeal was sent to You/R-3 to your Appeal specified Address in Yanam and that it was Evaded & Returned.

Thus publication is ordered for your Appearance & Objections, if any, in Hearing of Suit at 10 AM on **"14-08-2018"**

Take further Notice (hereby) the your default & failure in such Appearance may cause Hon'ble Court to set you (R-3) as Exparte and to pass further Order in Appeal as per Law.

**COUNSEL FOR APPELLANT**
**S.D.SRINIVAS**
**Advocate**
**Yanam (AND)**
**M.LAKSHMI NARASIMHAN**
**Advocate**
**No: 17-A, Chellan Nagar,**
**Puducherry - 605 011**










VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# తీరిన త్రాగునీటి సమస్య



విశాఖపట్నం : జి.వి.ఎం.సి. 28వ వార్డు నుండి వెంకటేశ్వరమెట్ట ప్రాంత ప్రజలు త్రాగునీరు కొళాయిలకు ధార పూర్తిగా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన విశాఖ అర్బన్‌జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి దక్షిణ నియోజవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమర్‌ను ప్రజాదర్బార్‌లో కలిసి ఈ విషయాన్ని విన్నవించారు. సమస్య విని స్పందించిన వాసుపల్లి గణేష్‌కుమార్ వెంటనే జివిఎంసి కమీషనర్ మరియు వాటర్ సెక్షన్ ఇఇల తో మాట్లాడి ఆ ప్రాంతంలో పర్యటించి ప్రజలయొక్క నీటి సమస్యను తెలుసుకున్నారు. ఇక్కడకు టిఎస్ ఆర్ కాంప్లెక్స్ నుంచి, ఎంజిఎం హైస్కూల్ వద్ద ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్ నుండి సప్లై వస్తుంది. 20 ఏళ్ళ క్రితం వేసిన 100 ఎఎం ఎసి పైపులను మార్చి వాటి స్థానంలో 200 మరియు 160 ఎంఎం హెచ్‌డిపిఇ పైపులను వేయడంతో వెంకటేశ్వరమెట్ట వాసులకు సంతృప్తికరంగా నీళ్ళు వస్తున్నాయి. దీంతో ఆ ప్రాంత వాసులు సంతోషం వక్యపరుస్తూ ఎమ్మెల్యే గణేష్‌కుమార్‌కు, అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిచేశారు. ఈ సందర్భంగా సమస్యను పరిష్కారానికి తన వంతుకృషిచేసిన విల్లూరి డాక్టర్ చక్రవర్తికి ఆయన సతీమణికి పుష్పగుచ్ఛంఇచ్చి సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.వి.వి.ఎస్ మూర్తి మహిళా సంక్షేమసంఘం అధ్యక్షురాలు విల్లూరి తిరుమలదేవి మరియు గైరమ్మ, ఫాతిమా, సత్య, మాధవి, కిరణ్మయి, సంతాన లక్ష్మీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిట్టివలస జ్యూట్ మిల్ సమావేశం పాల్గొన్న కార్మిక సంఘాలు



భీముని పట్నం: చిట్టివలస జ్యూట్ మిల్ సమావేశం విశాఖట్నంలోని డి.సి.ఎల్. ఆఫీస్‌లో డి.సి.ఎల్. లక్ష్మి నరసయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశం లో అయిదు కార్మికులు సంఘాలు పాల్గొన్నాయి. డి.సి.ఎల్. యూనియన్ నుండి ఒకొక్కరు వివరణ కోరగా గుర్తింపు యూనియన్ అధ్యక్షులు కాకర్లపూడి వరహాలరాజు మాట్లాడుతూ కార్మికులకు రావాల్సిన బకాయిలు అక్రమ లాకౌట్ కాలమంతా వడ్డీతో సహా చెల్లించాలని, లేదా యాజమాన్యంతో మంత్రి గంటా శ్రీనివాసరావు పూర్తి స్థాయిలో చర్చించి అప్పుడు యూనియన్ నాయకులుని పిలిచి విషయం చెపితే భారీ స్థాయిలో కార్మికులు తో బహిరంగ సభ పెట్టి కార్మికుల ఆమోదంతో ఒప్పందం జరుగుతుందన్నారు. ఆ తరువాత కాంగ్రెస్ కార్మికసంఘం నుండి దల్లి.అప్పలరెడ్డి మాట్లాడారు. అన్ని యూనియన్ నాయకులు మాట్లాడగా డి.సి.ఎల్ ఈ సమావేశం అనంతరం యాజమాన్యంతో సమావేశమయ్యి ఈ విషయాలు మంత్రి గంటా శ్రీనివాసరావుకి తెలియపరచి యూనియన్స్‌తో మరో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో చిల్ల వెంకటరమణ, జీరు వెంకటరెడ్డి, సరగడ శ్రీరామ్మూర్తి, సూరిగురువులు, దల్లి అప్పలరెడ్డి, మునకాల ఆదినారాయణ, చిల్ల గణేష్ రెడ్డి, అల్లు బాబురావు, కొండపు ఈశ్వరరావు, దేవుళ్ళు, నరవ రామారావు పాల్గొన్నారు

## టీటీడీ బోర్డు తీరుపై నిరసన

అమలాపురం : పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం నందు తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్మించిన నూతన వసతి గృహ సముదాయం శిలాఫలకంలో బ్రహ్మంగారి మఠాధిపతి పేరు లేకుండా వ్యవహరించిన టీటీడీ బోర్డు తీరు విచారకరమని అమలాపురం విశ్వబ్రాహ్మణులు తమ ఆవేదనను వ్యక్తం చేసారు. స్థానిక దుడ్డివారిఅగ్రహారం విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌లో అధ్యక్షులు అనుపోజు శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం వసతి గృహ సముదాయం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మఠాధిపతి వీరభోగ వసంత వెంకటేశ్వరస్వామి వారి పేరు శిలాఫలకంలో లేకపోవడం విశ్వబ్రాహ్మణులు, బ్రహ్మంగారి భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నవన్నారు. కావున మఠాధిపతి వారి పేరు శిలాఫలకంలో వేసి భక్తుల మనోభావాలు కాపాడాలని విశ్వ బ్రాహ్మణులు కోరారు. బ్రహ్మంగారి మఠాధి పతి, ఈశ్వరీమాతా మఠాధిపతులకు తిరుమల మహా ద్వార దర్శనం కల్పించాలని భక్తులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కట్టోజు సన్నయ్యదాసు, జిల్లా స్వర్ణకార సంఘం గౌరవాధ్యక్షులు తాళా బత్తుల అప్పలాచార్యులు, స్థానిక స్వర్థకార సంఘం అధ్యక్షులు తాళాబత్తుల లక్ష్మణరావు, కార్యదర్శి దార్ల లోకనాధచార్యులు, విశ్వబ్రా హ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుపాటి వేణుగోపాల్, మోగంటి ఫణి ప్రసాద్, ఓడూరి సాయికిరణ్, బొల్లోజు పెద్ద, పట్నాల వెంకట రమణ మల్లిఖార్జునరావు, చేబోలు గంగా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సీట్ల కోసం ప్రత్యేక అసెంబ్లీ

యానాం: ప్రైవేట్ వైద్య కళాశాలలు 50 శాతం ఇవ్వకుండా వ్యవహరిస్తున్న తీరుపై చట్టం తీసుకురావడానికి అవసరమైతే ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటుచేస్తామని స్పీకర్ వి. వైద్యలింగం తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలు 50 శాతం సీట్లు ఇవ్వకపోవడంతో ప్రతిభావంతులైన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని బడ్జెట్ సమావేశాలలో పలువురు సభ్యులు ప్రస్తావించారు. గత ఏడాది 284 మెడిసెన్ , 150 పిజీ డిగ్రీసీట్లు కళాశాల నుంచి వచ్చేయని ఈ ఏడాది ఎన్ని సీట్లు వస్తాయన్న దానిపై స్పష్టతలేదన్నారు. ఇతర రాష్ట్రాలలో వైద్య సీట్లు కేటాయింపువిషయంలో చట్టం ఉండగా పుదుచ్చేరిలో ప్రతియేటా యాజమాన్యాలతో చర్చలు జరిపి ఒప్పించవలసిన పరిస్థితి ఉందన్నారు. ఈ సభలో ముసాయిదా బిల్లు తేవాలంటే కేంద్ర హెూంశాఖ నుండి అనుమతిరావలసిఉందన్నారు. చట్టం తేలేకపోతే ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటుచేస్తామన్నారు.

## 90 మంది వైద్య పరీక్షలు

తాళ్లరేవు: వర్షాకాలంలో వచ్చే సీజన్‌లవ్యాధుల విషయంలో 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పోలేకూరు పంచాయతీ పరిధిలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. సిహెచ్‌సి వైద్యులు జిఎస్ చార్లి ఆధ్వర్యంలో 90 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీచేశారు. గ్రామాలలోన వీధలలో దోమలు నివారణకు వైద్యబృందం మందులను పిచికారి చేయించారు. విషజ్వరాలు, డెంగీ నివారణకోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో వై డానియల్, కె. రమేష్, ఎం కృపావతి, విఎల్ శ్రీనివాస్, ఎఎస్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మరోమృతదేహం లభ్యం

యానాం: వృద్ధ గౌతమీ గోదావరిలో ఎదురులంకవైపు పోలిశెట్టి మణీశా (14) మృతదేహం లభ్యం అయ్యింది. బుధవారం సాయంత్రం యానాం ఎదురులంక వారధి సమీపంలో ఎదురు లంక వైపు మృత దేహం తేలియాడుతూ కనబడటంతో స్థానిక మత్స్యకారులు గుర్తించి ఆ మృతదేహాన్ని గోదావరి యానాంవైపు రాజీవ్‌గాంధీ బీచ్‌కు తరలించారు. ఈ నెల 14 పసుపులంక రేవులో పడవ ప్రమాదంలో గల్లంతైన విద్యార్థినిలలో పోలిశెట్టి మణీశా గల్లంతైన విషయం విధితమే జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఎస్పి విశాల్ గున్నీలు నదీ ఒడ్డునే శవ పంచనామ నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు. ఇప్పటి వరకు నాలుగు మృతదేహాలు లభ్యంకాగా మరో ముగురి విద్యార్థినిల ఆచూకి కోసం గాలింపుజరుగుతుంది.

## గ్యాస్ సిలండర్ లీకై మహిళ మృతి

కొత్తపల్లి: గ్యాస్ సిలిండర్ వద్ద లీకవడంతో గృహానికి తీవ్రగాయాలై చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది కొత్తపల్లి ఎస్సై బి. కృష్ణమాచారి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి కొండవరం తోట వీధికి చెందిన తోట భూలక్ష్మి (55) ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం సుమారు 11 గంటల సమయంలో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ లీక్ మంటలు వ్యాపించడంతో ఆమె ముందు భాగం కాలిపోవడంతో కాలిన మంటలతో భూలక్ష్మి కేకలు వేయడంతో అటుగా వెళ్తున్న బట్టల మూట వ్యాపారి ఆ సంఘటన చూసి గ్యాస్ సిలిండర్ పై గోనెసంచి వేసి మంటలను అదుపు చేశారు అప్పటికే భూలక్ష్మి చేతులు ముందుభాగం మోకాళ్ళవరకు కాలిపోవడంతో అత్యవసర చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు అక్కడ చికిత్స పొందుతూ భూలక్ష్మి ఎస్సై తెలిపారు గ్యాస్ సిలిండర్ లీక్ అయిందా? పైపు లీక్ అయ్యిందా? అనే దిశగా దర్యాప్తు గ్యాస్ సిలండర్ లీకై మంటలు వ్యాపించాయ లేక పైపు లీకై మంటలు వ్యాపించి భూలక్ష్మి మరణించిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## త్వరలో తునిలో అన్నా క్యాంటిన్



తుని: అన్నా క్యాంటిన్‌ల ద్వారా పేద ప్రజలకు రూ. 5 లకే టిఫిన్, భోజనం అందిస్తున్నామని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. తురి సాయికల్యాణమండపంలో నియోజక వర్గ అభివృద్ధి కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ రూ. 175 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 5 లకే అన్నా క్యాంటిన్ ద్వారా టిఫిన్, భోజనం అందచేస్తున్నామని రెండవ విడతగా తునిలో త్వరలో అన్నా క్యాంటిన్‌ను ఏర్పాటుచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుని ఆసుపత్రి కమిటీ చైర్మన్ పి. శేషగిరిరావు, ఇనుగంటి సత్యనారాయణ, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ కజ్జాదారుల నుండి రక్షణ కల్పించండి

# కలెక్టరేట్ వద్ద వృద్ధురాలి ధర్నా



కాకినాడ : భూకజ్జాదారుల నుండి తనకు రక్షణ కల్పించి తనభూమిని తనకు అప్పగించాలని తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు మండలం, శరభవరం గ్రామానికి చెందిన ఎనబై ఏళ్ళ వృద్దురాలు కూచిమంచిం సీతాయమ్మ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ తన భర్త కూచిమంచి సుబ్రహ్మణ్యం పూర్వార్జితం అయిన వ్యవసాయ భూమి ప్రత్తిపాడు మండలం ఇ.గోకవరం గ్రామంలో సర్వే నెం.195లో సుమారు ఎ.25.00లు భూమి తన భర్త మరణాంతరం తనకు సంక్రమించిదన్నారు. అయితే గత సంవత్సరం ఆగష్టు 23న పెద్దిపాలెం గ్రామానికి చెందిన చింతాకుల రాఘవరావు, చింతాకులభాస్కరరావు, వేములపాలెంకు గ్రామానికి చెందిన తుట్టా మంగరాజు, పిల్లి రాఘవ, తుట్టాభూషణం, తుట్టా శ్రీను, పిల్లి నాగేశ్వరరావు, పెంకే సుబ్బారావు మరియు కొంత మంది వారి అనుచరులతో కలసితన వ్యవసాయ భూమిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి, కబ్జా చేయుటకు ప్రయత్నించడం జరిగిందన్నారు. దీనిపై గతంలో ప్రత్తిపాడు పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసారన్నారు.

కానీ ఇంత వరకు వారిని పోలీసులు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు, ఇతర ప్రలోభాలాకు తలొగ్గి వారిని అరెస్టు చేయకుండా, కోర్టుకు దాఖలు చేయ కుండా కాలయాపన చేస్తున్నారన్నారు. వృద్ధా ప్యంలో ఉన్న తనకు మానసిక వేదన, అధిక శ్రమకు గరిచేస్తున్నారని కన్నీటి పర్యాంత మయ్యారు. జీవనాధారమై తన భూమిని భూకబ్జాదారుల నుండి కాపాడి తనకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు వినతిపత్రం అందజేసారు.

## పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ బోనస్



అచ్యుతాపురం: పాడిరైతులకు హెరిటేజ్ డెయిరి అధిక రేటూ ఇస్తూ రైతుల అభివృద్ధికి తోడ్పడుతుందని అచ్యుతాపురం శాఖ హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. బుధవారం మండలంలోని నాయనమ్మపాలెం గ్రామదేవత కొత్తమ్మతల్లి పండుగ సందర్భంగా 45 మంది హెరిటేజ్ డెయిరి పాడిరైతులకు 425000 రూపాయలు బోనస్‌ను డెయిరీ మేనేజర్ పంపిణీచేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల సంక్షేమమే హెరిటేజ్ డెయిరీ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ప్రసాద్, అప్పనాయుడు, శ్రీనువాసు తదితర రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణి



విశాఖపట్నం : వాల్తేరు ఈస్టుపాయింట్ కాలనీలో గల కెడీపిఎం జివిఎంసి ఉన్నతపాఠశాలలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో తూర్పునియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఎన్టీఆర్ విద్యాజ్యోతి పథకం క్రింద 500 నోట్ పుస్తకాలు విద్యార్థులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు బైరెడ్డి పోతనరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ మళ్ల అప్పలరాజు, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ బోర ధనరెడ్డి, వాసు, ఎ. ఈశ్వరరావు, కె. గోవిందమ్మ, ఎం. మాలిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కడసారి చూపుకోసం ముమ్మర గాలింపు



యానాం/ఐ.పోలవరం: గోదావరి, సముద్రంలలో గల్లంతైన విద్యార్థినిల ఆచూకీ కోసం ముమ్మర గాలింపు కొనసాగుతుంది. బుధవారం ఉదయం సావిత్రి నగర్‌లో సముద్ర సంగమం ప్రాంతంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఎసఎపి విశాలగున్ని, పర్యవేక్షణలో ముమ్మర గాలింపుచర్యలు చేపట్టారు. ఈ నెల 14న పసుపులంక రేవులో పడవ గల్లంతు ఘటనలో గల్లంతైన ఆరుగురు విద్యార్థినిలు, ఒక మహిళ ఉండగా ఇందులో మహిళా ఇద్దరు విద్యార్థునిల మృతదేహాలు లభ్యం కాగా మరో నలుగురు విద్యార్థినిలు ఆచూకి దొరకకపోవడంతో గల్లంతైన విద్యార్థినిల కుటుంబాలలో కన్నీటి వ్యధ కొనసాగుతుంది. కడసారి చూపుకోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నప్పటికీ ఆచూకి దొరకకపోవడం కుటుంబ సభ్యులను తీవ్ర నిరాశకు గురిచేస్తుంది. ఒకపక్క కుటుంబ సభ్యులను పరామర్శించడానికి బంధువుల రాకతో ఆ కుటుంబాల విషాధం ఎక్కువ అవుతుంది. 16 బృందాలు సముద్ర సంగమంలో విస్తృతంగా గాలింపుచర్యలు చేపట్టినప్పటికీ ఆచూకి దొరకకపోవడం నిరాశను కలిగిస్తుంది. కుటుంబ సభ్యులు కడసారి చూపుకైనా దొరుకతాయని ఆశతో ఈ గాలింపును కొనసాగిస్తున్నారు. యానాం మత్స్యకారులు, గోదావరిలోని పలు పాయలలో ఉన్న మడఅడవులలోను గ్రీకులను క్షుణంగా పరిశీలిస్తున్నారు. చివరిచూపుఅయినా దక్కెలా భావనతో గాలింపులో పాల్గొంటున్నట్లు మత్స్యకారులు తెలిపారు. మత్స్యశాఖ ద్వారా 24 గంటలు గాలింపులు జరిపేలా ప్రోత్సహిస్తున్నట్లు మత్స్య శాఖ అధికారి దడాల గొంతియ్య తెలిపారు. మరో కొద్ది రోజులపాటు ఈ గాలింపు కొనసాగిస్తామని అయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఎస్‌పి విశాలగున్ని, యానాం ఎస్‌పి నితిన్ గోహల్, ముమ్మడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, రాంచంద్రపురం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు, ఈ గాలింపులో మరబోటులపై సముద్రం, గోదావరి పాల్గొన్నారు. ఉదయం 6 గంటలనుండి సాయంత్రం వరకు ఈ గాలింపు కొనసాగింది.

## ప్రజా సంకల్ప పాదయాత్రలో

# జగన్‌తో అడుగులు కలిపిన రఘురామ్



కాకినాడ: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డిని ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ఆర్ సేవాదళ్ స్టేట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఒమ్మి రఘురామ్ కలిశారు. ప్రజా సంకల్పయాత్ర 215వ రోజు అనగా బుధవారం ఉదయం కాకినాడ రూరల్ నియోజకవర్గం కొవ్వాడ గ్రామం నుంచి బయలుదేరుతున్న తరుణంలో ఆయనను కలిసేందుకు వైసీపీ నాయకులు డాక్టర్ ఒమ్మి రఘురామ్ తన అనుచరులు, వైసీపీ అభిమానులతో బుధవారం ఉదయం జగ్గంపేటలోని శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల వద్ద నుంచి సుమారు 200 మందితో కారులు, మరియు ఆటోలలో పయణమయ్యారు. వీరికి ముందుగా రఘురామ్ పార్టీ జెండాను ఊపి ర్యాలీ ప్రారంభించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం కొవ్వాడలో జగన్ బస చేసే శిబిరం వద్దకు చేరుకుని రఘురామ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్, జగన్ చిత్రపటాలతో ఉన్నటువంటి కటౌట్‌లను ఎత్తిచూపుతూ జై జగన్, జై వైఎస్ఆర్, కాబోయే సీఎం జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంకల్పయాత్రలో ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్ చిత్రపటాలకు ఆకర్షితులయ్యారు.

ఈ యాత్రలో రఘురామ్ తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులు, కాకినాడ రూరల్ నియోజకవర్గ సమన్వయ కర్త కురసాల కన్నబాబుతో కలిసి జగన్‌ను కలవడంతో జగన్ రఘురామ్‌తో కరచలనం చేసి ఎలా వున్నావు అంటూ ఆప్యాయంగా పలకరించి జగ్గంపేట నియోజకవర్గ పార్టీ పరిస్థితులపై కొంతసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా రఘురామ్ జగన్ అడుగులలో అడుగులు వేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, సుంకవిల్లి శ్రీనివాస్, పదిలం రాంబాబు, బిక్కిన వీరభద్రరావు, కర్రి సూర్యనారాయణమూర్తి, మండపాక నాగేశ్వరరావు, శీలామంతుల వీరబాబు, దాకారపు లోవరాజు, జక్కిలంక రామకృష్ణ, మోరుకుర్తి గంగాధర్, కొట్టు శివరామకృష్ణ, పసుపులేటి శివ, మోతి పోసిబాబు, దొరబాబు, గోనెల లోవరాజు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అభినవ 'శ్రీమంతుడు' బోకం శ్రీనివాస్

## సేవా తత్పరత, సమాజ హితమే ఆయన ధ్యేయం .. చెమట చుక్కలు, చిరునవ్వే ఆయన పెట్టుబడి

## జాతి, కుల, మతాలకు అతీతుడే నిజమైన నాయకుడు



బోకం శ్రీనివాస్.. విద్యావేత్తగా, వ్యాపారవేత్తగా, రాజకీయ నాయకునిగా, సంఘ సంస్కర్తగా, ఆధ్యాత్మికవేత్తగా మహా విశాఖ నగరంతో పాటు రూరల్ ప్రాంతాలైన పెందుర్తి, సబ్బవరం, పరవాడ, ఎస్.కోట తదితర ప్రాంతాలలో అందరికీ సుపరిచితుడే.

విశాఖపట్నం జిల్లా సబ్బవరం మండలంలో మారుమూల గ్రామమైన తవ్వవానిపాలెంలో జన్మించిన బోకం శ్రీనివాస్

చిన్నతనం నుండీ సామాజిక బాధ్యతపై అవగాహన కలిగించుకుని తోటి విద్యార్థులలో చురుకైన పాత్రను పోషిస్తూ, ఉన్నత విద్యలో ప్రావీణ్యం పొంది ఓ చిరుద్యోగిగా తన జీవన యాత్రను ప్రారంభించారు. పరులకు సహాయం చేయడంలో ఆనందం వెతుక్కునే బోకం శ్రీనివాస్ తన తోటి వారికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉత్సుకతతో ఉండేవారు. కృషి, పట్టుదల, చిరునవ్వే ఆయన పెట్టుబడిగా చేసుకుంటూ ఓ చిన్న వ్యాపార సంస్థను ప్రారంభించి చెమట చుక్కలనే సేద్యంగా చేసుకుంటూ తన వ్యాపార సామ్రాజ్యాన్ని అభివృద్ధి చేసుకున్నారు. అంతటితో తృప్తి పొందని బోకం శ్రీనివాస్ తన సన్నిహితులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఎంతో మందికి వారి వారి రంగాలలో ప్రావీణ్యత కలిగిన వారికి తన వంతు సంతు సహాయ సహకారాలందిస్తూ వారి జీవనోద్ధరణానికి పాటుపడుతున్నారు.

### జననీ జన్మభూమిశ్చ..

కన్న తల్లిని.. పుట్టిన ఊరిని మరిచిపోకూడదన్న శాస్త్రాన్ని నిజం చేయాలని తలచి తన స్వగ్రామమైన తవ్వవానిపాలెంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలనూ అభివృద్ధి చేసేందుకు తన సొంత నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామాలలో మంచినీటి సౌకర్యాలు, రోడ్ల మరమ్మతులు, విద్య, వైద్య అభివృద్ధికి తన వంతు సహాయ



సహకారాలందిస్తున్నారు.

### ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ..

గ్రామంలో ప్రతీ ఒక్కరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో నిర్వహించిన భారీ మెగా ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. నగరంలోనే వైద్య రంగంలో పేరు గాంచిన, నిష్ణాతులైన 50 మంది వివిధ శాఖలకు చెందిన వైద్యులను ఒకే శిబిరానికి తీసుకువచ్చి సుమారు 2,500 మందికి ఉచిత వైద్య సేవలందించి, వారికి 3 నెలలకు సరిపడు మందులను ఉచితంగా సరఫరా చేసి తన ఔదార్యాన్ని చాటుకున్న బోకం శ్రీనివాస్ అందరికీ ఆరోగ్య ప్రదాతగా వెలుగొందుతున్నారు. ఇంతే గాకుండా రూరల్ ప్రాంతాల నుంచి ఆరోగ్య సమస్యలపై విశాఖ నగరానికి వచ్చిన ఎంతో మంది అభాగ్యులకు తన వంతు వైద్య సేవలను అందిస్తున్నారు. ముున్ముందు కూడా గ్రామాలలో పారిశుద్ధ్యంతోపాటు నాణ్యమైన ఉచిత వైద్యమందించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామనడం అభినందనీయం.

### ఆధ్యాత్మికవేత్తగా..

పువ్వు పుట్టగానే పరిమళించే చందంగా చిన్న తనం



నుండి ఆధ్యాత్మిక చింతన కలిగిన బోకం శ్రీనివాస్ తాను సంపాదించిన వాటిలో కొంత పరుల సహాయానికి, ఇంకొంత ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారు. ఇందులో భాగంగా పెందుర్తి, సబ్బవరం మండలాల్లో ఎన్నో గ్రామాలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు విరివిగా చందాలు, దాన ధర్మాలు చేస్తున్నారు. సబ్బవరం పంచాయితీ పెదనాయుడుపాలెంలో నిర్మించిన నూకాలమ్మ ఆలయానికి రూ. 2,1600 విరాళాన్ని తనవంతుగా అందజేశారు. అలాగే తవ్వవానిపాలెం గ్రామం పుచ్చవాని చెరువు వద్ద శ్రీ ఉమా రామలింగేశ్వర విగ్రహ నిర్మాణానికి తన స్వీయ నిధులను వెచ్చించి శివలింగాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. శ్రీ కృష్ణుని ఆలయానికి, అమ్మవారి ఆలయాలను కూడా అభివృద్ధి చేశారు. వైష్ణవ క్షేత్రాలలో అతి పురాతనం, ప్రసిద్ధమైన శ్రీ వరాహ లక్ష్మి నృసింహస్వామి వారి సేవలో భాగంగా నిత్యాన్నదాన పథకానికీ, స్వామి వారు తిరువీధులలో ఊరేగేందుకు ఉపయోగించే వాహనాల తయారీకి కలిసి 10 లక్షల రూపాయలను దేవస్థాన అధికారులకు అందజేసి తన ఆథ్మాత్మికను నిరూపించుకున్నారు. సింహాద్రినాథుని వాహనాలలో అతి శ్రేష్ఠమైన పెదశేష వాహనానికి రెండు లక్షల 70 వేల రూపాయలు వెచ్చించి నిపుణులతో ఈ వాహనాన్ని ప్రత్యేకంగా రూపొందించి శ్రీవారికి సమర్పించారు. క్రితంసారి జరిగిన సింహాద్రినాథుని ఉత్తర ద్వార దర్శనం బోకం శ్రీనివాస్ సమర్పించిన పెదశేష వాహనంపైనే సింహాద్రి నాథుడు ఉభయ దేవేరులతో భక్తులకు వైకుంఠ నాథునిగా దర్శనమిచ్చారు.

గ్రేటర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం 38వ వార్డు ఎన్‌జిజిఓస్ కాలనీలో కొలువై ఉన్న, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయాభివృద్ధి నిమిత్తం రూ. పది లక్షలు విరాళంగా అందజేశారు. ఆ నిధులతో ఆలయ అభివృద్ధి మకుటాయమానంగా వెలుగొందుతోంది.

### సాంస్కృతిక కళాకారులకు, క్రీడాకారులకు ప్రోత్సాహాలు

సాంస్కృతిక కళా రంగం, క్రీడా రంగంపై ఉన్న మక్కువతో గ్రామీణ, పట్టణ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతీ సంవత్సరం గ్రామీణ క్రీడలలో భాగమైన ఎడ్లబండి పందాలు, గుర్రం పందాలుతోపాటు యువతలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడే క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్ , టెన్నిస్, తదితర క్రీడలలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆయా రంగాలలో పోటీలను నిర్వహించి క్రీడాకారులకు ఉత్తేజపరిచే విధంగా బహుమతులను తన స్వీయ నిధులతో అందజేస్తున్నారు. వారికి కావలసిన క్రీడా సామగ్రిని సమకూరుస్తున్న క్రీడాభిమాని బోకం శ్రీనివాస్. సాంస్కృతిక కళాకారులను ప్రోత్సహించేందుకు గ్రామాలలో రంగస్థల నాటకాలను ప్రదర్శింపచేసేందుకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. కళాకారుల సంక్షేమానికి తన వంతు సహాయాన్ని అందిస్తున్నారు.

### లే.. మేల్కో.. విజయం సాధించే వరకు విశ్రమించకు ..

### జాతి, కుల, మతాలకు అతీతుడే నిజమైన నాయకుడు

యువతకు ఆదర్శంగా నిలిచి వారి అభివృద్ధికి నిరంతరం తన వంతు తోడ్పాటునందించి నేనున్నానంటూ ఆపన్న హస్తాన్ని అందిస్తూ సేవా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించిన మహోన్నతమైన వ్యక్తి మా అన్నయ్య బోకం శ్రీనివాస్ అంటున్న శ్రీనివాస్ యూత్ సభ్యులు.

సమాజాభివృద్ధికి కంకణం కట్టుకున్న ఆయన సమాజంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ జాతి, కుల, మతాలకతీతంగా ఆపన్నహస్తంతో ఆదుకునే అమృతమూర్తి అని బోకం శ్రీనివాస్ యూత్ హర్షిస్తున్నారు.

అంతటి సహృదయం కలిగిన మనస్సు మారాజు బోకం శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా పేదలకు బియ్యం, మరియు వస్త్రదానం, మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక స్కాలర్‌షిప్పుల బహుకరణ, భక్త బృందం వారికి సన్మాన కార్యక్రమాలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్ యూత్ సభ్యులు తెలియజేశారు.

కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు అన్న
ఆర్యోక్తిని నిజం చేస్తూ సమాజ హితానికి ఎల్లప్పుడూ
కాంక్షించే నిస్వార్థ సేవా తత్పరుడు
బోకం శ్రీనివాస్ అనడంలో అతిశయోక్తి లేదు.
సేవా తత్పరతే అతని ధ్యేయం అనడానికి
నిదర్శనమేమంటే
సమాజంలో ఎవరికి కష్టం కలిగినా నేనున్నానంటూ
ఆపన్న హస్తాలతో ఆదుకునే వ్యక్తులలో శ్రేష్ఠుడు మన
బోకం శ్రీనివాస్ అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

**బోకం శ్రీనివాస్ అంటే**

ఒక భరోసా.. ఒక ఆత్మీయత,,
ఒక త్యాగం.. ఒక ధైర్యం..
అందుకే మీరు మా బలం - మేము మీ దళం..
ఎలుగెత్తి చాటుతున్నారు

**బోకం శ్రీనివాస్ యూత్**

## స్నేహమేరా జీవితం..

### స్వచ్ఛమైన స్నేహానికి మార్కు బోకం, చొక్కాకుల



నిరంతర శ్రామికులైన బోకం శ్రీనివాస్, చొక్కాకుల వెంకటరావు అన్ని రంగాలలో విజయం సాధించే వరకు నిద్రపోరనేది జగమెరిగిన సత్యమని పరిచయమైన ప్రతీ ఒక్కరికీ ఇదే భావన కలుగుతుంది. మంచి వ్యాపారవేత్తలుగా, లాభాపేక్ష లేకుండా తమ వ్యాపార ధోరణిని కొనసాగిస్తున్నారు. ఇతరులకు సాయం చేయడమే తమ పరమావధిగా, వృత్తినే దైవంగా ఎంచుకున్న మహోన్నత వ్యక్తిత్వం కలిగిన బోకం శ్రీనివాస్, చొక్కాకుల వెంకటరావు పరులకు సహాయం చేయడంలోనే దైవాన్ని వెతుక్కునే వారిలో మొదటి స్థానంలో ఉంటారనేది అతిశయోక్తి కాదు. వారిరువురు చేస్తున్న వ్యాపారాలు వేరైనా వ్యాపార రహస్యాలు రీత్యా ఎవరి వ్యాపారం వారిదే. వ్యాపారపరంగా వేరైనా స్నేహానికి పెట్టింది పేరుగా ఇద్దరు నిలుస్తున్నారు. నిస్వార్థపరత్వంతో వ్యాపారానికి పెట్టింది పేరుగా నిలిచేవారు.

సొంత లాభం కొంత మానుకు పొరుగువారికి తోడుపడవోయ్.. అన్న సూక్తిని నిజం చేస్తూ 'పూలకు సుగంధాన్ని అద్దినట్టు' ఇరువురు సామాజిక, కళాత్మక కార్యక్రమాలను విరివిగా చేపడుతున్నారు. ప్రజా సేవ చేయడంలో ఎవరికి వారే అందెవేసిన చేయి అన్నట్టు వ్యవహరిస్తున్నారు.

## బోకం శ్రీనివాస్ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



### హాజరుకానున్న వివిధ రంగాల ప్రముఖులు

### శ్రీనివాస్ యూత్ ఆధ్వర్యంలో పలు సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు

సబ్బబవరం : వైఎస్ఆర్ సీపీ నాయకుడు, సంఘ సేవకుడు, ప్రముఖ వ్యాపారవేత్త బోకం శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన స్వగ్రామమైన తవ్వవానిపాలెం గ్రామంలో బోకం శ్రీనివాస్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ వేడుకలకు ఆధ్యాత్మిక, వ్యాపార, రాజకీయ, సినిమా పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజరౌతున్నట్లు బోకం శ్రీనివాస్ యూత్ సభ్యుడు పవన్ డెక్కా ఒక ప్రకటనలో తెలియజేశారు. తమ నాయకుని పుట్టిన రోజు వేడుకలలో ఉదయం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు, మహిళలకు చీరల పంపిణీ, వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులకు సన్మాన, సత్కారాలు మరియు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా ప్రముఖ సినీ నటి కుమారి హంసనందిని, ప్రముఖ జానపద గాయిని కుమారి మంగ్లీ, ప్రముఖ టి.వి. యాంకర్ కుమారి అశ్వినిలతో పాటు డి-10 డ్యాన్సర్లు హాజరౌతారని తెలియజేశారు. వీరితోపాటు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హాజరౌతారని తెలియజేశారు. ఈ కార్యక్రమాలను వైఎస్ఆర్ సీపీ నాయకులు చొక్కాకుల వెంకటరావు పర్యవేక్షణలో నిర్వహించబడుతున్నాయి.



## ప్రజల ఆకాంక్ష..

మహనీయుడు, నిగర్వి, ధీమంతుడు, స్నేహశీలి, వ్యాపారవేత్త, కళాభిమాని, కళాపోషకుడైనటువంటి బోకం శ్రీనివాస్ కార్యాచరణను ప్రజలు మెచ్చుకుంటున్నారు. సంఘపరమైన కార్యక్రమాలు చేయడానికి, నాయకుల మద్దతు కొరకు బోకం శ్రీనివాస్ రాజకీయాలలోకి రావాలని, నిస్వార్థపరుడు, సంఘ సేవాతత్పరుడు రాజకీయాలలోకి వస్తే ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం ఉంటుంది కనుక బోకం శ్రీనివాస్ రాజకీయాలలోకి వచ్చి మరింతగా ప్రజాసేవ చేయాలని విశాఖ ప్రజలు కోరకుంటున్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### యాదృచ్ఛికమే కావచ్చు కానీ..

అగ్రరాజ్య అధినేతలు ట్రంప్, పుతిన్ ఫిన్లాండ్ రాజధాని హెల్సింకీలో భేటీ అయి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉద్రిక్తతలను నివారించడానికి, అమెరికా, రష్యా దేశాల మధ్య దృఢమైన సంబంధాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు ప్రకటించటం హర్షణీయ పరిణామం. సమావేశ వివరాలు వెలుగులోకి రాకున్నా ఈ శిఖరాగ్ర సమావేశానికి అత్యంత ప్రాధాన్యం కాదనలేనిది. సమావేశానంతరం అంతర్జాతీయ రంగంలో తక్షణ ప్రభావం చూపే సంచలనాత్మక ప్రకటనలేవీ లేకున్నా మొత్తంగా ఉద్రిక్తతలను సడలించే విధంగా మాట్లాడారు. ఇదొక మంచి ఆరంభమని నేననుకుంటున్నా, అందరికీ చాలా చాలా మంచి ఆరంభం అని ట్రంప్ అంటే, చర్చలు చాలా విజయవంతంగా, ఉపయోగకరంగా సాగాయని పుతిన్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలకు, యుద్ధాలకు కారణమవుతున్న రెండు అగ్రరాజ్యాలు ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా ఐక్యరాజ్యసమితితో గుర్తింపు పొందిన ఫిన్లాండ్‌లో సమావేశం కావటం యాదృచ్ఛికమే కావచ్చు కానీ, సందర్భోచితం. హెల్సింకీలో అమెరికా, రష్యాల మధ్య శిఖరాగ్ర సమావేశం ఇదే మొదటిది కాదు. గతంలోనూ 1997లో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, రష్యా అధ్యక్షుడు బోరిస్ ఎల్సిన్ కూడా ఇక్కడే భేటీ అయ్యారు. తాజా భేటీలో ఇరుదేశాధినేతలూ ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించటం కోసం సహకారంతో పనిచేయాలని భావిస్తున్నట్లు ప్రకటించటం ఆహ్వానించ దగ్గది. నాలుగైదు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా ఏమూలన ఏదేశంలో పరిణామం సంభవించినా దాని వెనుక అమెరికా, రష్యాల ప్రమేయం ఏదో రూపంలో ఉంటుందనేది జగద్విదితం. ఈ అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో ఆయా దేశాల ప్రజలతో సంబంధంలేని సరిహద్దు యుద్ధాలు దశాబ్దాలు కొనసాగాయి. దేశాలు విభజింపబడ్డాయి. దేశాల మధ్య కృత్రిమ గోడలు లేచి రావణ కాష్టంగా రగులుతున్నాయి. ఎన్నో మానవ హననాలు ఇంకా సాగుతున్నాయి. చాలా సందర్భాల్లో నిర్దిష్టంగా ఒక దేశంలో ప్రజలు, పాలకుల ప్రమేయం లేకుండానే అగ్రరాజ్యాధి నేతల వ్యూహాలు పన్నుతున్నారు. దీంతో ఆయా దేశాలు యుద్ధక్షేత్రంగా మారిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోంచే ప్రపంచశాంతి అగ్రరాజ్యాధి నేతల చేతుల్లోనే ఉన్నదన్న నిజం వేళ్లూనుకున్న ది. తాజాగా ఇప్పుడు ట్రంప్, పుతిన్ శిఖరాగ్ర సమావేశ లక్ష్యం కూడా ప్రపంచశాంతికి మార్గం వేయటంగా ప్రకటించటం ముదావహం. ఈ క్రమంలోంచే సిరియా, ఉక్రెయిన్, చైనా, అంతర్జాతీయ వ్యాపారంలో సుంకాలు, అణ్వాయుధ సంపత్తి తదితర అంశాలు చర్చనీయాంశాలయ్యాయి. ఏదైనా తమదాకా వస్తే కానీ తెలియదన్నట్లు.. అమెరికా, రష్యాలు ఇప్పటికైనా ప్రపంచ శాంతికి కట్టుబడి ఉండాలి. దశాబ్దాలుగా తమదైన ఆర్థిక, భౌగోళిక ఆధిపత్యం కోసం అమెరికా, రష్యాలు అనేక దేశాల అంతరంగిక, పాలనా వ్యవహారాల్లో తలదూర్చాయి. యుద్ధాలను ఎగుమతి చేశాయి. అంతర్యుద్ధాలను సృష్టించాయి. ఇప్పుడు ఏకంగా తమ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చేదాకా రావటంతో అమెరికాతో సహా రష్యా కూడా చర్చలతో సామరస్యాన్ని నెలకొల్పేందుకు ముందుకు వచ్చాయి. ఏకంగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యం ఉన్నదన్నది వెలుగు చూడటంతో ఇరు దేశాలకూ ఈ విషయం ప్రధానమైపోయింది. అమెరికా, రష్యా అధినేతల ఈ సుహృద్భావ భేటీలు ప్రదర్శనలు, ప్రకటనల వరకే పరిమితం కారాదు. నిర్దిష్టమైన కార్యాచరణతో శాంతిని నెలకొల్పడానికి చిత్తశుద్ధితో కృషిచేయాలి. ఉదాహరణకు సిరియాలో కొన్నేండ్లుగా సాగుతున్న మారణహోమాన్ని నిలిపివేయాలి. అమెరికా, రష్యా నిజాయితీగా ముందుకు వస్తే తప్ప సిరియాలో శాంతిస్థాపన సాధ్యం కాదు. సిరియాలోని అస్సాద్ ప్రభుత్వానికి రష్యా ఇస్తున్న అండ దండలు, ప్రభుత్వ వ్యతిరేక సాయుధ దళాలకు అమెరికా అందిస్తున్న సహకారం నిలిపివేయాలి. అప్పుడే సిరియాలో అంతర్యుద్ధం అంతం అవుతుంది. ఉక్రెయిన్ సంక్షోభం కూడా రష్యా, యూరప్ దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీసింది. పశ్చిమాసియాలోని అనేక ఘర్షణలకు బయటి శక్తులే కారణం. ఇలా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు, యుద్ధాలు, అంతర్యుద్ధాలు అగ్రరాజ్యాల జోక్యాలకు ప్రతీకలుగా ఎన్నైనా చెప్పుకోవచ్చు. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినందుకు అంతర్జాతీయ సమాజం ఇక శాంతి నెలకొంటుందని ఆశించింది. కానీ ఇంకా యుద్ధ జ్వాలలు ఆరడం లేదని ఇప్పుడిప్పుడే స్పష్టమవుతున్నది. ఇప్పటికైనా అమెరికా, రష్యా ఆర్థిక, రాజకీయాధిపత్య విధానాలకు వీడ్కోలు పలకాలి. ఆధునిక ప్రపంచంలో అన్ని సమస్యలకు శాంతియుత చర్చలే పరిష్కారంగా తమ ఆచరణ ద్వారా చాటి చెప్పాలి. చిన్న, పెద్ద తేడాలేవీ లేకుండా ప్రజాస్వామిక, సౌభ్రాతృత్వ విలువలకు, విధానాలకు పట్టంకట్టాలి.

## జాతీయ రహదారుల నిర్వహణకు ప్రత్యేక నిధి అవసరం

### గీతంలో జాతీయ రహదారుల మాజీ డైరెక్టర్ జనరల్



విశాఖపట్నం : దేశ ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తూ అన్ని ప్రాంతాలను కలిపే విధంగా నిర్మిస్తున్న జాతీయ రహదారులు జాతి సంపదలో భాగంగా పరిగణించాలని అలాగే రహదారుల మన్నిక, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా నిర్వహణ నిధిని ఏర్పాటు చేసి సరిఅయిన నిధులను కేటాయించాలని జాతీయ రోడ్డు రవాణ మంత్రిత్వశాఖ మాజీ డైరెక్టర్ జనరల్, ఏసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ డవలప్‌మెంట్ డైరెక్టర్ డి.పి.గుప్తా పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన 'డాక్టర్ కె.ఎల్.రావు పేరిట ఏర్పాటు చేసిన ధార్మికోపన్యాసం'లో 'రహదారుల అభివృద్ధి- సవాళ్ళు -వ్యూహాలు 'అనే అంశంపై ప్రసం గించారు. రహదారుల నిర్మాణం అనేది రాష్ట్రాల పరిధిలోనిది అయినప్పటికీ 2000 సంవత్సరం నుంచి కేంద్రప్రభుత్వం కూడా రాష్ట్రాల మధ్య సమతుల్యత సాధించడానికి జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తూ వస్తోందన్నారు.భారత మాల పరియోజన పథకం కింద దేశంలో 800 కిలోమిటంర్ల మేర ఎక్స్‌ప్రెస్ హైవేలను,రెండు వేల కిలోమిటర్ల మేర తీరప్రాంత మరియు పోర్టులను అనుసంధానం చేసే రహదారులు, రెండు వేల కిలోమిటర్ల మేర అంతర్జాతీయ మరియు సరిహద్దు రహదారుల నిర్మాణం చేపట్టనున్నారని దీనికి గాను 5లక్షల 35 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వ వెచ్చించనున్నదని తెలిపారు. ఇంతమొత్తాన్ని రహదారుల నిర్మాణం పై పెట్టుబడిగా పెడుతున్న ప్పుడు వాటి మన్నిక, నిర్వహణ పైనా సమానంగా దృష్టి సారిచాల్సి ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు.నిర్వహణ లోపాల కారణంగా భవిష్యత్తులో రహదారుల పై 35 వేల కోట్ల రూపాయిల మేర నష్టం వాటిల్లు తుందన్నారు. రహదారుల నిర్వహణ సరిగా లేని పక్షంలో వాహనాల జీవితకాలం తగ్గిపోవడం, అధికంగా ఇందనం ఖర్చు కావడం, కాలుష్యం, రహదారి ప్రమాదాల తీవ్రత పెరగటం జరుగుతుందన్నారు. రహదారి నిర్మాణం, నిర్వహణలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తే ప్రభుత్వాలు రహదారిపై చేసే వ్యయాన్ని విద్యా, ఆరోగ్య రంగాల పైకి మరల్చవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి ఆధ్యక్షత వహించిన గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ విద్యావేత్తగా, రాజకీయ నాయుకుడిగా డాక్టర్ కె.ఎల్.రావు నిజాయితీగా సేవలందించి దేశానికి ఉపయుక్తం ఆయిన నిర్మాణాలు అందించారని కొనియాడారు.ఆయన ఆలోచనలలో ఒకటయిన నదుల అనుసంధానం పై ప్రభుత్వాలు నేడు దృష్టి సారించడం గమనించాలన్నారు.నీటి పారుదల సౌకర్యాల మాదిరిగానే రవాణా సధుపాయాలు ముఖ్యంగా రహదారి నిర్మా ణం దేశానికి అవసరమన్నారు. చైనా, అమెరికా, యురోపియన్ దేశాలతో పోల్చితే రహదారి నిర్మాణంలో భారతదేశం సాధించాల్సిన ప్రగతి ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి డి.పి.గుప్తాను వైస్ ఛాన్సలర్ సన్మానించారు. కార్యక్రమంలో గీతం ప్రోవైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ కె.లక్ష్మీప్రసాద్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.వి.రమేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఆటో డ్రైవర్ హత్య

### కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి





విశాఖ క్రైం: 104 కూడలి వద్ద నివాసముంటున్న ఆటో డ్రైవర్ పై ఇద్దరు యువకులు బీర్ బాటిల్స్ తో హత్య యత్నం నకు పాల్పడ్డరు . దింతో కప్పర నటరాజు (35 ) తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి అతడిని కెజిహెచ్ కు తరలించారు.

ప్రస్తుతం నటరాజు కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు .విషయం తెలుసుకున్న ఎయిర్ పోర్ట్ సి.ఐ మళ్ల శేషు ఘటన స్థలం వద్దకు చేరుకుని పరిస్థితి సమిక్షించారు .

కాగ గాయపడ్డ వ్యక్తికి బార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు . హత్య యత్నం నకు సంబందించి మరన్ని వివరాలు తెలియల్సి ఉంది ...

## పేజీ తరువాయి

### సభ సజావుగా సాగనివ్వండి

(జులై 20) చర్చ చేపట్టనున్నట్లు తెలిపారు. ఆ రోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేసి అవిశ్వాసంపై చర్చ చేపడతామని వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం ఏపీ విభజన చట్టంపై స్వల్పకాలిక చర్చ చేపట్టనున్నారు. బీఏసీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. టీడీపీ ఎంపీ కేశినేని నాని.. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. బుధవారం సభ ప్రారంభమవగానే టీడీపీ ఎంపీల అవిశ్వాస తీర్మానం అందిందని స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు. దాన్ని సభ ముందు ఉంచారు. తీర్మానంపై చర్చకు 50 మందికిపైగా సభ్యులు మద్దతుగా లేచి నిలబడటంతో స్పీకర్ అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించారు. చర్చపై తేదీని బీఏసీ సమావేశంలో ఖరారు చేశారు.

కేంద్ర ప్రభుత్వంపై టీడీపీ ఎంపీ కేశినేని నాని లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం, ఆ తీర్మానాన్ని స్పీకర్ సుమిత్రా మహాజన్ ఆమోదించడంపై శ్రీకాకుళం ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఏపీకి ప్రత్యేక హెూదా కోసం కేంద్రంపై పోరాటం నుంచి టీడీపీ వెనక్కి తగ్గబోదనే విషయం స్పీకర్‌కు స్పష్టమైందని, మొత్తానికి ఫైనల్‌గా వారు రియలైజ్ అయ్యారని రామ్మోహన్ నాయుడు ట్వీట్ చేశారు.

'టీడీపీ ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కు తగ్గబోదనే విషయాన్ని మేడం స్పీకర్ ఎట్టకేలకు అర్థం చేసుకున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల మొదటి రోజే అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించారు. మా అవిశ్వాసానికి ఇతర పార్టీలు కూడా తమ మద్దతును ప్రకటించడం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకానికి నిదర్శనం' అంటూ రామ్మోహన్ నాయుడు రాసుకొచ్చారు.

### ఏపీకి ఇచ్చింది, చేసిందీ సభలోనే వివరిస్తా

విజయసాయిరెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితం అన్నారు. టీడీపీతో కుమ్మక్కవ్వాల్సిన అవసరం తమకు లేదన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో ఏపీని పోల్చవద్దన్నారు. ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక హోదా మాత్రమే ఇస్తున్నామని చెప్పారు.

### వైకాపా నేత అనవసర విమర్శలు చేస్తున్నారు

విజయసాయిరెడ్డి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంతో పోరాటానికి కలిసి రాకుండా ఒంటెద్దు పోకడలు అవలంభిస్తున్న వైకాపాకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు.

### ఎలాంటి పరిణామాలకూ వెనుకాడొద్దు

కూడగట్టాలని సూచించారు. పార్టీ ఎంపీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన చంద్రబాబు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై హితభోద చేశారు. అఖిలపక్షం భేటీలో చర్చల సారాంశాన్ని ఎంపీలు సీఎంకు వివరించారు. ఇటీవల మాజీ ఎంపీ ఉండవల్లితో జరిపిన చర్చల సారాంశాన్ని ముఖ్యమంత్రి వారికి వివరించారు. అన్యాయం చక్కదిద్దుతామని చెప్పిన భాజపా... ఇప్పుడు అన్యాయం చేయటం మోసమేనని సీఎం ఉద్ఘాటించారు. ప్రజాకోర్టులో వారిని దోషులుగా నిలబెట్టాలని... ఏ పార్టీలు మద్దతిస్తాయో ప్రజలే చూస్తారన్నారు. పోరాటం సమయంలో వైకాపా ఎంపీలు గోదా వదిలేసి... బయటకొచ్చి పోరాడుతున్నట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. వైకాపా పలాయన వాదానికి ఇదే నిదర్శనమని చంద్రబాబు అన్నారు. వాళ్ల రాజీనామాలను ప్రజలు పట్టించుకోకపోవడంతో... సభలో వారి గొంతు లేకుండా పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని మండిపడ్డారు. వాళ్ల విశ్వసనీయత పోయిందనే తెలుగుదేశం విశ్వసనీయత దెబ్బ తీసేందుకే ప్రయత్నిస్తున్నారని..., ప్రత్యర్థుల కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీలకు హితవు పలికారు.

### అవినీతిలో మాత్రం స్మార్ట్ సిటీ

ఆరోపించారు. గజ దొంగలు పాలిస్తే ఎలా ఉంటుందో దానికి కాకినాడే నిదర్శనమని వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు ప్రచార ఆర్భాటాలు తప్ప చేసేందేమీలేదని జననేత ధ్వజమెత్తారు. తూర్పు గోదావరిలో అంతులేని అవినీతి జరుగుతోందని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలను టీడీపీకి కట్టబెట్టినా.. సంతలో పశువులను కొన్నట్లు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను కొన్నారని వైఎస్ జగన్ విరుచుకుపడ్డారు.

వైఎస్ జగన్ తూర్పు గోదావరి జిల్లా కాకినాడలోని సంతచెరువు వద్ద జరిగిన బహిరంగ సభలో ఏమన్నారంటే..కాకినాడ స్మార్ట్ సిటీగా మారలేదు.. అవినీతి మాత్రం స్మార్ట్‌గా జరుగుతోంది. జిల్లాలో 19మంది ఎమ్మెల్యేలకు 17 మంది చంద్రబాబు వద్దే ఉన్నారు. అయినా చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లాలకు చేసిందేమీ లేదు. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో కాకినాడకు చంద్రబాబు ఏంచేశారు? కాకినాడలో ప్రభుత్వం, ప్రైవేట్ ఆస్తులను విచ్చలవిడిగా కబ్జా చేస్తున్నారు. కాకినాడలో యథేచ్ఛగా పేకాట క్లబ్బులు నడుస్తున్నాయి.

ప్రతీనెల పేకాట క్లబ్బుల నుంచి టీడీపీ నేలకు మాముళ్లు అందుతున్నాయి. లంచం లేనిదే ఒక్క పని కూడా ముందుకు వెళ్లడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 400 కోట్లు కాకినాడకు వస్తే.. కేవలం రూ. 50కోట్లు కూడా కాకినాడకు ఖర్చు పెట్టని పరిస్థితి. కాకినాడలో డంపింగ్ యార్ట్ మార్చాలని జనం చెబుతున్నా.. గత నాలుగేళ్లగా చంద్రబాబు పట్టించుకోవడం లేదు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి కాకినాడకు ప్రకటించిన మంచినీటి పథకం ప్రాజెక్టుల పనులు ఎక్కడి వేసిన గొంగలిలా అక్కడే ఉన్నాయి. టీడీపీ ప్రభుత్వంలో లంచాలు లేనిదే పనులు జరగడం లేదు. పేదవాడి వద్ద అవినీతి చేయాలంటే అంతకంటే సిగ్గులేని వ్యక్తి ఎవరు ఉండరు అని వైఎస్ జగన్ దుయ్యబట్టారు.

కాకినాడ అర్బన్‌లో వైఎస్ఆర్ 13 వేల ఇళ్లు కటించారు. నాలుగేళ్లలో చంద్రబాబు ఒక్క ఇల్లైనా కట్టించారా? పేదల ఫ్లాట్లలో కూడా చంద్రబాబు అవినీతి చేస్తున్నారు. చంద్రబాబు ఫ్లాట్లు ఇస్తే తీసుకోండి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే ఆ ఫ్లాట్లపై ఉన్న అప్పును మాఫీ చేస్తాం. కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు లేవు. ఇద్దరు రోగులకు ఒకే బెడ్ ఇస్తున్నారు. కాకినాడ ఆస్పత్రిలో 500పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. చంద్రబాబు పాలన అంతా అవినీతి చేయడం, వెన్నుపోట్లు పొడవడం. వారం రోజుల కిందట చంద్రబాబు సింగపూర్ పోయారు. కట్టిన, కనపడని అవినీతి గురించి చంద్రబాబు సింగపూర్‌లో మాట్లాడారు. సింగపూర్‌లో చంద్రబాబు అన్ని అబద్ధాలే చెప్పారు. అమరావతిలో ఎలక్ట్రిక్ వాహనాలు ఉన్నాయట. అమరావతిలో ఇప్పటివరకు ఒక్క పర్మినెంట్ ఇటుక కూడా పడలేదు.

అమరావతిలో ఎమ్మెల్యే గేదెలు గడ్డి మేస్తు కనిపిస్తాయి. అమరావతిలో చంద్రబాబు బాహుబలి గ్రాఫిక్స్ కనిపిస్తాయి. నాలుగేళ్లలో రూ. 20 వేలకోట్లు పెట్టుబడులు కూడా రాలేదు. పరిశ్రమలకు ఇవ్వాల్సిన రాయితీలను నాలుగేళ్లుగా బకాయి పెడుతున్నారు. అలాంటి చంద్రబాబుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇచ్చిన వాళ్లకు బుద్ధి ఉందా? వైఎస్ జగన్ పేర్కొన్నారు.

ఈజ్ ఆఫ్ డుయింగ్ కాదు.. ఈజ్ ఆఫ్ కరప్షన్

కరెంట్ చార్జీలు రూ. 3.75 పైసల నుంచి రూ. 8.75పైసలకు పెంచడం వలన కర్నూల్ జిల్లాలో నాపరాళ్ల పరిశ్రమలు మూతపడ్డాయి. కర్నూల్, అనంతపురం, చిత్తూరు, ప్రకాశం జిల్లాలలో గ్రానైట్ పరిశ్రమలపై రాయల్టీ విపరీతంగా పెంచడం ద్వారా ఈ పరిశ్రమలన్నీ మూతపడే స్థాయికి వచ్చాయి. ఇదేనా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే? ఏపీలో ఉన్నది ఈజ్ ఆఫ్ డూయింగ్ కాదు.. ఈజ్ ఆఫ్ కరప్షన్ అని రాజన్న బిడ్డ ఎద్దేవా చేశారు.

మోసంలో చంద్రబాబు నంబర్ వన్ స్థానం..

హోదా కోసం వైఎస్సార్‌సీపీ లోక్‌సభ ఎంపీలు రాజీనామా చేశారు. టీడీపీ ఎంపీలు కూడా రాజీనామా చేసి నిరాహార దీక్ష చేసి ఉంటే అప్పుడ దేశం మొత్తం ఏపీ వైపు చూసేది. మోసం చేయడంలో చంద్రబాబుకు నెంబర్‌వన్ స్థానం వచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నీరుగార్చినందుకు చంద్రబాబుకు నంబర్‌వన్ స్థానం వచ్చింది. గ్రామాల్లో మన పిల్లలను తాగించడంలో చంద్రబాబుకు నంబర్ వన్ స్థానం. పెట్రోల్, డీజిల్ ధరలు దేశంలో ఎక్కడా లేని విధంగా ఉన్నందుకు నంబర్ వన్ స్థానం. ప్రతీ కులాని మోసం చేయడంలో చంద్రబాబుకు నెంబర్ వన స్థానం. హామీలను అమలు చేయమని అడిగితే వారిని కొట్టించడంలో నెంబర్ వన్. మట్టి ఇసుక, బొగ్గు, కరెంగ్ కొనుగోళ్లుయ కాంట్రాక్టర్లు రాజధాని భూములు దోచుకోవడంలో చంద్రబాబుకు నంబర్‌వన్ స్థానం. ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబుకు నెంబర్‌వన్. ఓటుకు కోట్లు కేసులో వ్యవస్థలను మ్యానేజ్ చేసుకుని కేసులు లేకుండా చేసుకోవడంలో నెంబర్‌వన్ స్థానం. లంచం లేనిదే పనులు జరగకుండా చేయడంలో నెంబర్‌వన్ స్థానం. చంద్రబాబు జీవితమంతా అబద్ధాలు, వెన్నుపోట్లు, మోసాలు, అవినీతి అని జననేత విమర్శలు గుప్పించారు.

## లారీల నిరవధిక బంద్‌తో ప్రజలకు ఇబ్బంది కలుగకూడదు

**- నిత్యావసర సరకుల రవాణాకు ఆటంకం కలగకుండా సహకరించాలి**

**- బంకుల్లో తగినంత పరిమాణంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు వుంచాలి - జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం: ఈనెల 20వతేదీ నుండి నిర్వహించ తలపెట్టిన ఆలిండియా లారీల నిరవధిక బంద్ సందర్భంగా జిల్లా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సహకరించాలని లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కోరారు. శాంతి, భద్రతలకు విఘాతం కలిగే విధంగా ప్రవర్తిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో పోలీస్, రవాణా, పౌర సరఫరాలు, ఆర్‌టిసి అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, లారీ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆయన సమావేశమై లారీల నిరవదిక బంద్‌పై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిత్యావసర సరకుల రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా సహకరించాలని లారీ ఆపరేటర్స్ ప్రతినిధులను కోరారు. బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర సరుకుల కొరత ఏర్పడకుండా చూడాలని, రేషన్ డిపోల ద్వారా నిత్యావసర సరకులు పంపిణీకి తగు ఏర్పాట్లు చేయాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. బంకుల్లో తగినంత పరిమాణంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు వుండేలా చూడాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులను కోరారు. లారీల సమ్మె నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడుతుందనే ఆందోళనతో బంకుల వద్ద ముందుగానే బారులు తీరవద్దని జిల్లా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆర్‌టిసి బస్సులో కూరగాయలు, పాలు, నిత్యావసర సరుకుల రవాణాను అనుమతించాలి అని ఆర్‌టిసి ఆర్ఎంను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్‌దేవ్‌శర్మ, జాయింట్ కలెక్టర్ జి.సృజన, ఎస్.వెంకటేశ్వర రావు, నిర్మలాభాయి, సువార్తావాణి, రామశాస్త్రి, పి.లక్ష్మి నారాయణ, పి.వెంకటరాజు తదితరులతో పాటు ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, లారీ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గగనతలంలో ఢీకొన్న రెండు విమానాలు

వాషింగ్టన్: పైలట్లకు శిక్షణ ఇస్తున్న రెండు విమానాలు గగనతలంలో ఒకదాన్నొకటి ఢీకొన్నాయి. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 19ఏళ్ల భారతీయ యువతి కూడా ఉంది. అమెరికాలోని ఫ్లోరిడాలో ఈ ఘటన చోటు చేసుకుంది. మియామిలోని డీన్ ఇంటర్నేషనల్ ఫ్లైట్ స్కూల్‌కు చెందిన పైపర్ పీఏ-34, సెస్నా 172 విమానాల్లో పైలెట్లకు శిక్షణ ఇస్తున్నారు. రెండు విమానాలు మియామి గగనతలంలో ఉన్న సమయంలో ఒక్కసారిగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో భారతీయురాలు నిషా సెజ్వాల్‌తో పాటు జార్జ్ శాన్‌చెజ్(22), రాల్ఫ్ నైట్(72) ప్రాణాలు కోల్పోయారు. నాలుగో వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ప్రమాదం జరిగిన విషయాన్ని మియామి ఫ్లైట్ స్కూల్ అధికారులు ధ్రువీకరించారు. విమాన శకలాల కింద ఇద్దరి మృతదేహాలను కనుగొనగా.. ప్రమాద స్థలానికి కొద్దిగా దూరంలో పడి ఉన్న రెండో విమాన శకలం దగ్గర మూడో మృతదేహాన్ని గుర్తించారు.